ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
6-12-2025
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 94

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news



# నర్సంపేటలో రూ.532 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

బీఆర్ఎస్ నేతలు అధికారంలో ఉండగా గత పదేళ్లలో భారీగా ఆస్తులు సంపాదించారు.. కానీ ఈ ప్రాంతం అభివృద్ధిని గాలికి వదిలేశారని సిఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ ఆనాడు వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్లేనని అన్నారు.. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం.. వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తూ.. వరికి ప్రోత్సాహకాలిచ్చామని తెలిపారు. సన్న వడ్లుల పండిస్తే 500 బోనస్ ఇస్తున్నామని అన్నారు. ఉచిత విద్యుత్ పేటెంట్ మా పార్టీదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గత పాలకులు ఫాంహౌస్ లు కట్టుకున్నారు, విమానాలు కొన్నారు.. ఉద్యమగడ్డ వరంగల్ కు మాత్రం ఏమీ ఇవ్వలేదని ఘాటు విమర్శలు చేశారు. గత పాలకులు రైతు రుణమాఫీ చేయలేదు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ చేసింది..

- బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధిని గాలికి వదిలేశారు
- ఫ్రామ్‌హౌజ్‌లు కట్టుకుని వేలకోట్లు వెనకేసుకున్నారు
- వరివేస్తే ఉరి అని రైతులను బెదిరించారు
- సన్నవడ్లకు 500 బోనస్ ఇస్తున్నాం
- రుణమాఫీ చేసి రైతులను ఆదుకున్నాం
- రాష్ట్రంలో కోటి 10 లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం
- 3 కోట్ల 10 లక్షల మందికి సన్న బియ్యం ఇస్తున్నాం
- ఉచిత విద్యుత్‌కు పేటెంట్ కాంగ్రెస్ మాత్రమే
- హైదరాబాద్ తరహాలో వరంగల్ అభివృద్ధి చేస్తున్నాం
- ప్రజాపాలన విజయోత్సవ సభలో సిఎం రేవంత్ రెడ్డి

**వరంగల్,ప్రభాత సూర్య** రాష్ట్రంలో కోటి 10 లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం.. 3 కోట్ల 10 లక్షల మందికి ఈ ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. వరంగల్ విమానాశ్రయం కోసం గత సీఎం కేసీఆర్ ఏనాడూ ప్రయత్నించలేదు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించి కొత్తగా ఒక్క ఎయిర్‌పోర్టు ను కూడా సాధించలేదని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం వరంగల్ జిల్లా నర్సంపేటలో పర్యటించారు.

2లో

# ఏకపక్షం అవుతున్న పంచాయితీ ఎన్నికలు

- ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో తొలివిడత 20 గ్రామాల సర్పంచ్ లు ఏకగ్రీవం
- 3682 వార్డులో 1045 వార్డు సభ్యులు ఏకగ్రీవం
- రెండు, మూడో విడతలో భారీగా ఏకగ్రీవం కానున్న పంచాయితీలు
- ఏకగ్రీవమైన పంచాయితీలపై ప్రత్యేక దృష్టి పెట్టిన అధికారులు
- ఉపసర్పంచ్ ని ఎన్నుకునే పనిలో నిమగ్నమైన ఏకగ్రీవమైన పంచాయితీలు

7లో



2లో

## చంద్రబాబును కలిసిన మంత్రి కోమటిరెడ్డి

గ్లోబల్ సమ్మిట్ కు ఆహ్వాన పత్రిక అందచేత

# భారత్‌తో బంధం మరింత బలోపేతం

## భారత్-రష్యా మధ్య 64 బిలియన్ డాలర్ల వ్యాపారం
## ఇరుదేశాల మధ్య మరింత వాణిజ్య సహకారం

- అమెరికా ఆంక్షలు ఉన్నా చమురు రవాణా ఆగదు
- సొంత కరెన్సీలతో వ్యాపారానికి చేరువగా ఉన్నాం
- అణువిద్యుత్ తదితర రంగాల్లో సహకారం కొనసాగిస్తాం
- ఉగ్రవాదంపై పోరులో భారత్‌తో కలిసి నడుస్తాం
- ఉక్రెయిన్‌తో యుద్ధంపై మోడీ సూచనలు స్వాగతిస్తున్నాం
- మోడీతో భేటీలో సంయుక్త మీడియా సమావేశంలో పుతిన్



**న్యూఢిల్లీ,ప్రభాత సూర్య :** టెర్రరిజానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో భారత్‌తో కలిసి నడుస్తామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. టెర్రరిజాన్ని పూర్తిగా నాశనం చేసేందుకు భారత్‌కు అండగా ఉంటామని స్పష్టం చేశారు. శుక్రవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ద్వైపాక్షిక శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ, పుతిన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ..

మిగతా 2లో

## భారత్,రష్యాల శాంతిమార్గం

- భారత్ ఎల్లప్పుడూ శాంతిపక్షమే
- దైత్యంతోనే రష్యా, ఉక్రెయిన్‌లు విభేదాల పరిష్కారం
- పుతిన్‌తో భేటీలో ప్రధాని మోడీ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ,ప్రభాత సూర్య :** శాంతిపక్షానే భారత్ నిలుస్తుందని, ఉక్రెయిన్ సంక్షోభాన్ని శాంతియుతంగా, చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు సహకరిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.



# ఆర్‌బిఐ మరోమారు కీలక నిర్ణయం

## రెపోరేటును మరో 25 బేసిన్ పాట్లు తగ్గింపు
## తాజా నిర్ణయంతో తగ్గనున్న రుణాల వడ్డీలు

**ముంబై,ప్రభాత సూర్య :** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోసారి శుభవార్త ప్రకటించింది. కీలక వడ్డీ రేట్లను మరో 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గిస్తున్నట్టు పేర్కొంది. దీంతో రెపో రేటు 5.25 శాతానికి దిగొచ్చింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం వెల్లడించారు.

2లో

# ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మా లక్ష్యం

- అర్బన్ ఏరియాల్లో కూడా బహుళ అంతస్థుల నివాసాలు
- హిల్ట్ పాలసీపై కెటిఆర్‌వి అర్థం లేని విమర్శలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి



2లో



# వివిధ రాష్ట్రాల్లో మంత్రుల పర్యటన

గ్లోబల్ సమ్మిట్ ఆహ్వాన పత్రికలు అందచేత

# ఆర్‌బిఐ మరోమారు కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

అయితే.. ఈ ఏడాదిలో ఇప్పటికే వడ్డీ రేట్లపై ఆర్బీఐ ట్రిపుల్ బొనాంజా ప్రకటించింది. ఫిబ్రవరి, ఏప్రిల్ నెలల్లో కీలక వడ్డీరేట్లపై 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది. ఆ తర్వాత జూన్ నెలలో మరోసారి ఏకంగా 50 పాయింట్ల మేర కోత విధించింది. దీంతో 2025 ఏడాదిలోనే మొత్తం రెపో రేటు 1.25 మేర తగ్గింది. మొత్తంగా ఏడాది ముగింపు దశలో ఈ ఏడాది ఇప్పటికే వడ్డీ రేట్లపై ట్రిపుల్ బొనాంజా ప్రకటించిన ఆర్‌బీఐ.. మరోసారి గుడ్‌న్యూస్ చెప్పింది. దీంతో రెపో రేటు 5.25 శాతానికి దిగొచ్చింది. రూపాయి పతనం కొనసాగుతున్నప్పటికీ ద్రవ్యోల్బణం కనిష్ఠ స్థాయికి పడిపోవడం, వృద్ధిరేటు పెరగడంతో రేట్ల కోత చేపట్టినట్లు మల్హోత్రా వెల్లడించారు. వడ్డీ రేట్లను తగ్గించడంతో గృహ, వాహన రుణ గ్రహీతలకు మరికొంత ఉపశమనం లభించినట్లయ్యింది. జీఎస్టీ హేతుబద్ధీకరణతో కొనుగోళ్లు పెరగడంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో 8.2శాతం వృద్ధి నమోదైంది. దీంతో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ వృద్ధి రేటు అంచనాలను 6.8 శాతం నుంచి 7.3 శాతానికి పెంచుతున్నాం. ద్రవ్యోల్బణం కూడా తగ్గుముఖం పట్టింది. అందువల్ల ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యోల్బణం అంచనాలను 2.6శాతం నుంచి 2 శాతానికి తగ్గిస్తున్నాం అని ఆర్‌బిఐ గవర్నర్ వివరించారు. రూ.1 లక్ష కోట్ల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీస్‌ల విక్రయాల కోసం ఓపెన్ మార్కెట్ ఆపరేషన్స్‌ను నిర్వహించాలని నిర్ణయించాం. విదేశీ మారక నిల్వలు 686 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. రాబోయే 11 నెలల వరకు దిగుమతులకు ఇవి ఉపయోగపడతాయి. తాజాగా రెపో రేటును 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గడంతో 5.50 శాతంగా ఉన్న రెపో రేటు 5.25 శాతానికి దిగొచ్చింది. దీంతో వడ్డీ రేట్ల తగ్గింపుతో దేశ వ్యాప్తంగా బ్యాంకులు తమ లోన్ వడ్డీ రేట్లను త్వరలోనే సవరించనున్నాయి. ఫలితంగా.. హోమ్ లోన్, కారు లోన్, పర్సనల్ లోన్‌లపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశముంది. ఇది సామాన్యుడికి గొప్ప ఊరట కలిగించే నిర్ణయమని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. ఆర్బీఐ తాజా నిర్ణయంతో హోమ్ లోన్ ఖాతాదారుల చెల్లింపు విధానం ఎలా ఉంటుందో ఓసారి పరిశీలిస్తే.. 8.5 శాతం వడ్డీ రేటుతో 15 ఏళ్లు, 20 ఏళ్లు, 25 ఏళ్ల చొప్పున కట్టేందుకు తీసుకున్న లోన్.. 25 బేసిస్ పాయింట్ల రెపో రేటు తగ్గింపుతో 8.25 శాతం వడ్డీతో కట్టాల్సి ఉంటుంది.రూ.25 లక్షలు హోమ్ లోన్ 15 ఏళ్ల కాల పరిమితితో తీసుకున్నట్టయితే గతంలో 8.5 శాతం వడ్డీతో రూ.24,254 ఈఎంఐ కట్టాల్సి ఉండేది. కానీ, ప్రస్తుతం.. 8.25 శాతం వడ్డీతో రూ.24,254 ఈఎంఐ చెల్లిస్తే చాలు. ఇలా మొత్తం కాల పరిమితిలో రూ.65,696 ఆదా చేసుకునేందుకు వెసులుబాటు ఏర్పడింది.

# భారత్,రష్యాల శాంతిమార్గం

న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్ తో శుక్రవారం జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ప్రధాని పాల్గొన్నారు. అనంతరం ప్రధాని మాట్లాడుతూ, దేశాల సంక్షేమం శాంతి మార్గంలోనే ఉందని, దౌత్యం ద్వారానే రష్యా, ఉక్రెయిన్‌లు విభేదాలను పరిష్కరించుకుంటారనే నమ్మకం తనకు ఉందని చెప్పారు. భారత్, రష్యా కలిసి ప్రపంచాన్ని శాంతి మార్గంలో నడిపిద్దామని పుతిన్‌తో అన్నారు. ఉక్రెయిన్ సంక్షోభం మొదలైనప్పటి నుంచి పుతిన్ ప్రభుత్వం భారత్‌పై విశ్వాసం ఉంచి ప్రతి విషయాన్ని తమతో పంచుకుందని మోదీ అన్నారు. ఇరుదేశాల మధ్య నమ్మకం అనేది గొప్ప బలమని, ఇదే విషయాన్ని తాము పదేపదే చెబుతూ వచ్చామని, ప్రపంచానికి కూడా తెలియజేశామని అన్నారు. ఇటీవల కాలంలో గ్లోబల్ నేతలతో తాను ఎప్పుడు మాట్లాడినా ఇండియా తటస్థం కాదనీ, ఇండియాకు స్పష్టమైన వైఖరి ఉందని, శాంతియుతంగా జరిగే ఏ పరిష్కారానికైనా తమ మద్దతు ఉంటుందని చాలా స్పష్టంగా చెప్పామని మోదీ తెలిపారు. భారత్-రష్యా మధ్య భాగస్వామ్యానికి ఇంధన భద్రత అనేది బలమైన స్తంభం వంటిందని, పరస్పర లాభదాయక సహకారాన్ని తాము కొనసాగిస్తామని మోదీ చెప్పారు. సివిల్ న్యూక్లియర్ ఎనర్జీలో తమ భాగస్వామ్యం దశాబ్దాల నాటిదని, క్రిటికల్ మినిరల్స్ అంశంలోనూ పరస్పర సహకారం తప్పనిసరని అన్నారు. ఆర్థిక సహకారం పెంపునకు విజన్ 2023 డాక్యుమెంట్‌పై ఉభయదేశాలు సంతకం చేసినట్టు చెప్పారు. ఇండియా-రష్యా బిజినెస్ ఫోరంలోనూ ఈరోజు తామిరువురూ పాల్గొంటామని, ఇరుదేశాల మధ్య వాణిజ్య సంబంధాలను పటిష్టం చేసేందుకు ఇది వేదిక అవుతుందని తాము బలంగా నమ్ముతున్నామని చెప్పారు. కాగా, ఉక్రెయిన్‌తో శాంతియుత పరిష్కారానికి తాము పని చేస్తున్నట్టు పుతిన్ కూడా ప్రధాని మోదీకి తెలిపారు. కాగా, దీనికి ముందు పుతిన్‌కు రాష్ట్రపతి భవన్‌లో ఘన స్వాగతం పలికారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. తన పర్యటనలో భాగంగా రాజ్‌ఘాట్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి పుతిన్ నివాళు లర్పించారు. మోడ్రన్ ఇండియా వ్యవస్థాపకుల్లో ఒకరిగా, గొప్ప ఫిలాసఫర్‌గా, మానవతావాదిగా మహాత్మాగాంధీ నిలిచారని, ప్రపంచ శాంతికి ఎనలేని కృషి చేశారని పుతిన్ అక్కడి విజిటర్స్ బుక్‌లో రాశారు. స్వేచ్ఛ, మంచితనం, మానవత్వంపై మహాత్మాగాంధీ ఆలోచన నేటికీ నిత్య నూతనమని గుర్తుచేసుకున్నారు.

# వివిధ రాష్ట్రాల్లో మంత్రుల పర్యటన

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్-2047 గ్లోబల్ సమ్మిట్ కు హాజరవ్వాలని వివిధ రాష్ట్రాల్లో పర్యటించిన మంత్రులు ఆయా సిఎంలకు ఆహ్వానాలు అందించారు. డిప్యూటి సిఎం జా÷-ఖండ్ సిఎంను ఆహ్వానించారు. అలాగే జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను, తమిళనాడు సిఎం స్టాలిన్‌ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా ఆహ్వానించారు. న్యూఢిల్లీలోని జమ్ముకశ్మీర్ హౌస్‌లో సీఎం ఒమర్ అబ్దుల్లాను శుక్రవారం మంత్రి ఉత్తమ్ కలిశారు. ఈ భేటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ముద్రించిన ఆహ్వాన పత్రికను జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాకు ఉత్తమ్ కుమార్ రెడ్డి అందజేశారు. అలాగే స్టాలన్‌కు కూడా పత్రికను అందించారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వృద్ధి లక్ష్యంగా తెలంగాణ భవిష్యత్తు సంకల్పంతో ముందుకు సాగుతుందని వివరించారు.

# చంద్రబాబును కలిసిన మంత్రి కోమటిరెడ్డి

అమరావతి: చంద్రబాబు విజన్‌కి తగ్గట్టు అమరావతి ఫ్యూచరిస్టిక్ క్యాపిటల్‌గా అభివృద్ధి చెందుతోందని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును ఆహ్వానించేందుకు ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చిన కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. పవన్ కల్యాణ్‌పై అప్పటి పరిస్థితుల మేరకు వ్యాఖ్యలు చేశా.. ఇప్పుడు చంద్రబాబును ఆహ్వానించడానికి వచ్చా. రెండు రాష్ట్రాలు కలిసి ఉండాలి.. అదే స్నేహం కొనసాగాలి. చంద్రబాబు విజన్ 2020 అభివృద్ధికి ప్రతిరూపం హైదరాబాద్ అని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శుక్రవారం కలిశారు. ఉండవల్లిలో చంద్రబాబు నివాసంలో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు సీఎం చంద్రబాబును ఆహ్వానించారు. అనంతరం ఇరు రాష్ట్రాలకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మీడియాతో మాట్లాడారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు సీఎం చంద్రబాబును ఆహ్వానించేందుకు తాను అమరావతికి వచ్చానని తెలిపారు.

## భారత్‌తో బంధం మరింత

# బలోపేతం



(మొదటి పేజీ తరువాయి)

'మోదీతో నిర్మాణాత్మక చర్చలు జరిగాయి. భారత్ ఆతిథ్యం ఎంతో సంతోషాన్నిచ్చింది. అనేక అంశాల్లో ఇరుదేశాల మధ్య అవగాహన కుదిరింది. విభిన్న అంశాలపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నాం. భారత్-రష్యా మధ్య 64 బిలియన్ డాలర్ల వ్యాపారం జరిగింది. ఇరుదేశాల మధ్య ట్రేడ్ మరింత పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆయిల్ సహా అన్ని రంగాల్లో సహకారం అందిస్తాం. ఉమ్మడి ప్రాజెక్టులు, సాంకేతిక అంశాల్లో పరస్పర సహకారం ఉంటుంది. సొంత కరెన్సీల్లో ఇరుదేశాల మధ్య వాణిజ్యం జరుగుతోంది. కొడంకుళం అణువిద్యుత్ ప్రాజెక్టుకు సహకరిస్తాం. విద్యుత్ రంగంలో ఖర్చు తగ్గింపునకు సాయం అందిస్తాం. భారత్‌తో కీలక ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. భారత్‌కు నిరంతరంగా ఇంధనాన్ని సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నాం' అని అన్నారు. భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందని అధ్యక్షుడు పుతిన్ తెలిపారు. వచ్చే ఏడాది భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందన్నారు. భారత్‌కు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తామన్నారు. ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ఆపటానికి ప్రధాని మోదీ ఎంతో ప్రయత్నిస్తున్నారని చెప్పారు. యుద్ధం ఆపే ప్లాన్ గురించి తనకు వివరించి చెప్పారని అన్నారు. అమెరికా లాంటి దేశాల నుంచి వాణిజ్య ఒత్తిడులు ఎదురైతున్నప్పటికీ .. భారత్- రష్యా మధ్య ఇంధన సరఫరా కొనసాగుతుందని స్పష్టం చేశారు. పశ్చిమ దేశాల నుంచి వస్తున్న ఒత్తిడుల కారణంగా కొంతకాలంగా చమురు దిగుమతులను భారత్ తగ్గించినప్పటికీ.. ఆ దేశాభివృద్ధికి సహకరించడం కోసం సరఫరాను పెంచేందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. గతేడాది భారత్-రష్యా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 12 శాతం పెరిగి.. రికార్డు సృష్టించిందని రష్యా అధ్యక్షుడు అన్నారు. ఈ ఏడాది కూడా ఇదే స్థాయిలో పెరుగుదల ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం 2030 నాటికి 100 బిలియన్ డాలర్లకు చేరుతుందని పుతిన్ ఆశాభావం వ్యక్తం చేశారు. రక్షణ సహకారాన్ని కూడా మరింత విస్తరిస్తామని తెలిపారు. రష్యా దృష్టి పెట్టాల్సిన కీలక సవాళ్ల గురించి మోదీ తనతో చర్చించారని.. భారత్- యురేషియా ఆర్థిక సంఘం మధ్య స్వేచ్ఛా వాణిజ్య మండలాన్ని సృష్టించడం వంటి వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు. అంతే కాకుండా భారత్-రష్యా క్రమంగా చెల్లింపుల కోసం తమ జాతీయ కరెన్సీలను ఉపయోగించే దిశగా కదులు తున్నాయని.. దాదాపు 96 శాతం వాణిజ్య చెల్లింపులు జాతీయ కరెన్సీలలోనే జరుగుతున్నాయన్నారు.మీడియా సమావేశంలో మోదీ మాట్లాడుతూ.. ఉగ్రవాదంపై పోరుకు భారత్- రష్యా కలిసి నడుస్తాయన్నారు. ఇటీవల పహల్గాంలో జరిగిన దాడికి, గతేడాది రష్యా రాజధాని మాస్కో లోని క్రాకస్ సిటీ కాన్సర్ట్ హాల్‌లో జరిగిన దాడికి మూల కారణం ఉగ్రవాదమేనని అన్నారు. మానవత్వ విలువలపై చేస్తున్న ఈ ప్రత్యక్ష దాడులకు వ్యతిరేకంగా ఉగ్రవాదంపై పోరుకు ఇరుదేశాలు ఏకమైనట్లు తెలిపారు. భారత్, రష్యా, యూఎన్, జీ20, బ్రిక్స్ వేదికలు సన్నిహిత సహకారాన్ని కలిగి ఉన్నాయని.. ఈ వేదికలన్నింటిలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సహకారాన్ని కొనసాగిస్తామన్నారు.

# నర్సంపేటలో రూ.532 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



రూ.532 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం నర్సంపేటలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. వరంగల్ గడ్డకు చెందిన ఎందరో వీరులు తమ పరాక్రమాన్ని ప్రపంచానికి చూపారు. కాకతీయ యూనివర్సిటీ పోరాటాలు ఎప్పుడూ స్ఫూర్తినిస్తాయి. తెలంగాణ వస్తే.. సమస్యలు పరిష్కారం అవుతాయని ఈ జిల్లా ప్రజలు ఆశించారు. కుర్చీలో కూర్చున్న వారి ఆస్తులు పెరిగాయి కానీ, ప్రజల జీవితాలు మారలేదు. మీ ఓటునే ఆయుధంగా మార్చి.. గడీల పాలనను కూల్చారు. ప్రజాపాలనకు రెండేళ్లు పూర్తవుతోంది. వరి వేస్తే.. ఉరి వేసుకున్నట్టే అని ఆనాటి సీఎం కేసీఆర్ అన్నారు. ఈ ప్రభుత్వం మాత్రం.. రైతు పండించిన చివరి గింజ వరకు కొంటోంది. కాంగ్రెస్ వస్తే.. కరెంట్ ఉండదని ఆనాటి సీఎం దుష్ప్రచారం చేశారు. రైతు బంధు బంద్ అవుతుందని ప్రజలను బెదిరించారు. కాంగ్రెస్ పవర్‌లోకి వచ్చాక.. రాష్ట్రాన్ని దోచుకున్న వారి పవర్ మాత్రమ్ కట్ అయ్యింది. వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌పై పేటెంట్ హక్కు ఉన్నది కాంగ్రెస్‌కు మాత్రమే. గత సీజన్‌లో 9 రోజుల్లోనే రూ.9వేల కోట్లను రైతు భరోసా కింద ఇచ్చాం. ఈ దేశంలో వరి అత్యధికంగా పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే. సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నాం. గత ప్రభుత్వం పదేళ్లపాటు పేదలకు కొత్తగా ఒక్క రేషన్ కార్డు కూడా

ఇవ్వలేదు. రాష్ట్రంలో 1.10 కోట్ల రేషన్ కార్డుల ద్వారా.. 3.10 కోట్ల మంది లబ్దిదారులకు సన్నబియ్యం ఇస్తున్నాం. రేషన్ కార్డుల్లో కొత్తవారికి చేర్పులు, మార్పులకు అవకాశం కల్పించాం. సన్నబియ్యం ద్వారా పేదల ఆకలి తీరుస్తున్నాం అని సీఎం అన్నారు. రేవంత్ తో సహా వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి. వరంగల్ ఎమ్మెల్యేలు, నాయకులు, అధికారులు సీఎం రేవంత్ కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నర్సంపేటపై వరాల జల్లు కురిపించారు సీఎం రేవంత్. రూ.532.24 కోట్లతో నర్సంపేటలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు సీఎం. రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ÷ఔ.130 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల, వసతి గృహాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.÷ఔ.82.56 కోట్లతో హన్మకొండ-నర్సంపేట-మహబూబాబాద్ రోడ్డు విస్తరణ, మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. ÷ఔ.17.28 కోట్లతో నర్సంపేట-పాఖాల రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ. 56.40 కోట్లతో నర్సంపేట నుంచి నెక్కొండ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.26 కోట్లతో ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నాం

### మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు విమర్శలు

అమరావతి: మెడికల్ కాలేజ్ లు ప్రైవేటీకరణ చేయొద్దని మేము ఆందోళన చేస్తుంటే ప్రభుత్వ హాస్పిటల్ ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చి వారి జీతభత్యాలు రెండేళ్లు భరిస్తామని చెబుతున్నారని మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు పేర్కొన్నారు. ఐదేళ్లు మూడు లక్షల కోట్లు అప్పు చేయడం విధ్వంసమైతే.. 16 నెలలో రెండు లక్షలు కోట్లు అప్పు చేయడం విధ్వంసం కాదా చంద్రబాబు.. నాడు- నేడు కార్యక్రమం విధ్వంసం అని చంద్రబాబు చెప్తున్నారు.. ఇంగ్లీష్ మీడియం తెచ్చింది మేము.. మీరు ఆపేశారని ఆరోపించారు. ఇక, చంద్రబాబు మాటలు ఆడితే విధ్వంసం గత ప్రభుత్వం చేసిందని అంటున్నాడు.. రాష్ట్రాన్ని మీరు పూర్తిగా నాశనం చేస్తున్నారని సీదిరి అప్పలరాజు అన్నారు. హోం మంత్రి అనిత, సత్యకుమార్, బాలకృష్ణ లేని మెడికల్ కాలేజ్ లు ఎక్కడి నుంచి తేవాలని అంటున్నారు

## ప్రతి పేదవాడికి ఇందిరమ్మ

# ఇల్లు మా లక్ష్యం

హైదరాబాద్,క్రైమ్ మిర్రర్): తమ ప్రభుత్వం వచ్చాక పేదలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల అంశంపై నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు కేటాయించే బాధ్యత తీసుకున్నట్లు పేర్కొన్నారు. వచ్చే మూడేళ్లలో అర్బన్ ప్రాంతాల్లోనూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం. ఇక్కడ జీ ప్లస్ త్రీ, జీ ప్లస్ ఫోర్ విధానంలో నిర్మిస్తాం. మధ్యతరగతి వర్గాలకూ మంజూరయ్యేలా చర్యలు చేపట్టాం. ప్రస్తుతం 3.82 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందని పొంగులేటి తెలిపారు. రాష్ట్రంలో మూడు లక్షల ఇందిరమ్మ ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. త్వరలో లక్ష ఇళ్లు గృహప్రవేశానికి సిద్ధం అవుతాయని పేర్కొన్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మూడు లక్షల ఇళ్లకు గృహప్రవేశం పూర్తి అవుతుందని వివరించారు. వచ్చే ఏప్రిల్ నాటికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం అవుతుందని చెప్పుకొచ్చారు. కోర్ అర్బన్ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం కూడా ప్రణాళిక సిద్ధమైందని వెల్లడించారు. గ్రౌండ్ ప్లస్ ఫోర్ బిల్డింగ్ నిర్మించి పేదలకు ఇచ్చే ప్రణాళికలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. త్వరలో అర్బన్ ప్రణాళిక ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఓ ఆర్ ఆర్‌కు ఆనుకుని నలువైపులా ఉన్న స్థలాల్లో ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఒక్కో చోట 10వేల ఇళ్లు నిర్మించి నో ప్రాఫిట్, నో లాస్ కింద మధ్యతరగతి ప్రజలకు ఇస్తామని వివరించారు. గ్లోబల్ సమ్మిట్‌లో ప్రణాళికలు ప్రకటిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గగత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ శాఖను నిర్వీర్యం చేసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హౌసింగ్ శాఖను తిరిగి తాము బలోపేతం చేశామని వివరించారు. గతంలో నిర్మించి మధ్యలో వదిలేసిన ఇళ్లకు కూడా ఇందిరమ్మ పథకం వర్తింపజేయాలని తాము ఆలోచిస్తున్నామని చెప్పుకొచ్చారు. రూరల్‌లో, అర్బన్‌లో ఇళ్ల స్థలం లేని నిరుపేదలకు కూడా త్వరలో శుభవార్త చెబుతామని పేర్కొన్నారు. ఒక విడతలోనే ఇళ్లు ఇచ్చి తాము చేతులు దులుపుకోమని చెప్పుకొచ్చారు. హిల్ట్‌పాలసీ పై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. హిల్ట్ పాలసీపై కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ అధికారంలోకి వస్తే హిల్ట్ పాలసీ రద్దు చేస్తామని అంటున్నారని... నోటికొచ్చినట్లుగా కేటీఆర్ మాట్లాడటం సరికాదని హితవు పలికారు. బీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ అని.. వారి హయాంలో ఇష్టం వచ్చినట్లుగా చేశారని ఫైర్ అయ్యారు. తమ ప్రభుత్వం చాలా వినూత్న నిర్ణయాలు తీసుకుంటుందని.. కేసీఆర్ హయాంలో లాగా తాము చేయమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

# శ్రీలంకను కుదిపేసిన దిత్వా తుఫాన్

కొలంబో,క్రైమ్ మిర్రర్): దిత్వా తుఫాన్ ద్వీప దేశం శ్రీలంకను భారీగా కుదిపేసింది. తుఫాను బీభత్సానికి కుండపోత వర్షాలు కురిశాయి. దీంతో ఎక్కడికక్కడ వరదలు సంభవించాయి. ఇళ్లు కూలిపోయాయి. కొండచరియలు విరిగిపడ్డాయి. అనేక పట్టణాలు పూర్తిగా నీట మునిగాయి. వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. శ్రీలంక విపత్తు నిర్వహణ కేంద్రం వెల్లడించిన వివరాల ప్రకారం.. 20 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి. రోడ్లు, వంతెనలు కొట్టుకుపోవడంతో జనజీవనం స్తంభించింది. దిత్వా తుఫాను బీభత్సానికి భారీగా ఆస్తి ప్రాణ నష్టం సంభవించింది. నవంబర్ 16 నుంచి ఇప్పటి వరకూ 486 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 341 మంది ఆచూకీ గల్లంతయింది. ఈ సంక్షోభ సమయంలో భారత దేశం శ్రీలంకకు అండగా నిలుస్తోంది.




# కరికులంలో ఉద్యోగావకాశాలకు ప్రాధాన్యం.....

## హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ బాలకిష్టా రెడ్డి.....

## గ్లోబల్ టీపీఓ మరియు హెచ్ఆర్ లీడర్షిప్ ఎక్సలెన్స్ సమిట్ 2025....



**మాదాపూర్ ప్రభాత సూర్య :** కరికులం లో ఉద్యోగావకాశాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ బాలకిష్టా రెడ్డి తెలిపారు. తెలంగాణ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్, ఆల్ ఇండియా ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్‌తో కలిసి గ్లోబల్ టీపీఓ మరియు హెచ్ఆర్ లీడర్షిప్ ఎక్సలెన్స్ సమిట్ 2025ను మాధాపూర్‌లోని టీ–హబ్లో నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి జాబ్ ఓరియెంటెడ్ కోర్సులు ఉండాలి, ఎలాంటి జాబ్ ఓరియెంటెడ్ ఆపర్చునిటీస్ క్రియేట్ అవుతున్నాయన్న దానిపై ఈ వర్క్‌షాప్ చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. జేఎన్‌టీయూ పరిధిలో ఉన్న 235 కళాశాలలు ఇక్కడకు వచ్చాయన్నారు. ప్రత్యేకంగా జాబ్ అవుట్ కమ్ ఓరియెంటెడ్ కోర్సులు క్రియేట్ చేస్తున్నామన్నారు. కంపెనీల సీఈఓలు, హెచ్‌ఆర్లు ఇక్కడ ఉన్నారన్నారు. వీళ్ల అవసరాలను బేస్ చేసుకొని మన కరికులాన్ని తయారు చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ డాక్టర్ కే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇప్పుడు పోటీ పక్క వాడితో కాదని.. ప్రపంచంతో పోటీ పడాలని పేర్కొన్నారు. అందుకు పాఠ్యాంశాలలో సమూలంగా మార్పులు చేశామన్నారు. 'రైజింగ్ తెలంగాణ 2047'లో విద్య ఎంతో ముఖ్యమన్నారు. అన్ని ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలలో పాఠ్యాంశాలను మార్చామన్నారు ఆంగ్ల భాషలో ప్రావీణ్యం ఉండాలన్నారు. ఆంగ్ల భాషలో కమ్యూనికేషన్ పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు డాక్టర్ జయరాం మాట్లాడుతూ ఇది ఒక అద్భుతమైన వేదిక అన్నారు. ఇక్కడకు ప్లేస్మెంట్ ఆఫీసర్లు, అకాడమీ, కార్పొరేట్ ప్రతినిధులు విచ్చేశారన్నారు. ఇండస్ట్రీ, అకాడమీ నుంచి వచ్చిన ప్రతి ఒక్కరూ ఇక్కడ ఉన్నారన్నారు. ఈ రెండు రోజులలో ఆయా రాష్ట్రాల నుంచి వచ్చిన వారిని సత్కరించనున్నామని చెప్పారు. ఈ సమ్మిట్ విద్యార్థులకు లాభదాయకమైన ఫలితాలను తీసుకురాబోతుందని పేర్కొన్నారు. శుక్రవారం ప్రారంభమైన ఈ అంతర్జాతీయ సదస్సు నేడు శనివారం తో ముగియనుంది. ఈ సమ్మిట్‌లో దేశ నలుమూలల నుంచి వచ్చిన 24 రాష్ట్రాల ట్రైనింగ్ మరియు ప్లేస్మెంట్ ఆఫీసర్స్ ఛాప్టర్లు, హెచ్ఆర్ నాయకులు, పాలసీ మేకర్లు, అకాడమిషియన్లు ఒకే వేదికపై సమావేశం అయ్యారు. ట్రైనింగ్, ప్లేస్మెంట్స్, హ్యూమన్ రిసోర్స్ అభివృద్ధి రంగాల్లో సంభాషణ, సహకారం, వినూత్నతకు ఇది ఒక విశేషమైన వేదిక అయింది. ఈ సమ్మిట్లో జాతీయ, అంతర్జాతీయ హెచ్ఆర్ నాయకుల కీలక ప్రసంగాలు, ప్యానల్ చర్చలు, టీపీఓలు, హెచ్ఆర్ నిపుణులు, పరిశ్రమ ప్రముఖులకు ప్రత్యేక నెట్‌వర్కింగ్ అవకాశాలు, 24 రాష్ట్ర ఛాప్టర్ల మధ్య సహకార కార్యక్రమాలు, ఉపాధి అవకాశాలు, ఇండస్ట్రీ, అకాడమియా భాగస్వామ్యాల బలోపేతంపై దృష్టి సారించారు. ఈ సమ్మిట్ భారతదేశంలో ప్రతిభ అభివృద్ధి, ప్లేస్మెంట్ వ్యూహాలకు కొత్త దిశను చూపుతుంది. విద్య, ఉపాధి రంగాల్లో ఇన్నోవేషన్, లీడర్షిప్‌కు కేంద్రంగా హైదరాబాద్ స్థాయిని మరింత బలోపేతం చేస్తుంది.





# సర్పంచిగా గెలిపిస్తే

# కొత్తగూడెం అభివృద్ధి చేసి చూపిస్తా

## లకావత్ మాధవి రమేష్ నాయక్

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 5:** గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల్లో హత్నూర మండలం కొత్తగూడెం గ్రామంలో గత పది సంవత్సరాల నుండి ఏకధాటిగా పరిపాలన చేస్తున్న రమేష్ నాయక్ ఆ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఎనలేని సేవలు అందిస్తున్నాడు. రమేష్ నాయక్ అంటేనే మండలంలోని పేద ప్రజలు నీరాజనం పట్టే జననాయకుడు. 2025 స్థానిక సంస్థల సర్పంచి ఎన్నికల్లో కొత్తగూడెం గ్రామం నుండి తన భార్య లకావత్ మాధవిని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా రంగంలోకి దింపాడు. అయితే తన భార్యను గ్రామం నుండి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో పలు రకాల అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన హామీలు గుప్పించారు. గ్రామంలో నాలుగు ప్రదేశాలలో 30 అడుగుల వీధి దీపాలు ఏర్పాటు చేస్తానని తెలిపాడు. అలాగే గ్రామంలో ఆడపిల్ల పుడితే 5000 రూపాయలు నగదు అందిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో ఇంటర్, డిగ్రీ పూర్తయిన యువతకు ఉపాధి చూపిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో ఎవరైనా మరణిస్తే వారి కుటుంబానికి 5000 రూపాయల నగదు ఇస్తానని తెలిపారు. గ్రామంలో పెళ్లైన నిరుపేద ఆడబిడ్డకు 11 వేల రూపాయలు నగదు ఇస్తానని హామీ ఇచ్చారు. కొత్తగా ఎవరైనా ఈ ఇల్లు నిర్మాణం చేసుకుంటే వారికి 21000 వేల రూపాయలు అందిస్తానని తెలిపారు. ఇంకా అనేక రకాల సౌకర్యాలు గ్రామానికి అందించి మన గ్రామాన్ని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతారని గ్రామస్తులకు హామీ ఇస్తున్నానని ఆయన ఓటర్లకు తెలిపారు. అందుకే తన భార్యను కొత్తగూడెం గ్రామం నుండి సర్పంచిగా గెలిపించవలసిందిగా ఆయన పత్రికాముఖంగా గ్రామ ప్రజలను కోరారు.

# నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్





## యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ యం.హనుమంత రావు

**చౌటుప్పల్. డిసెంబర్ 05. ప్రభాత సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఫేజ్–3 లో భాగంగా చౌటుప్పల్ మండలం పరిధిలోని చిన్న కొండూరు, పంతంగి గ్రామాలలోని నామినేషన్ కేంద్రాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ యం. హనుమంత రావు స్వయంగా ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు. శుక్రవారం నామినేషన్ల ప్రక్రియ చివరి రోజు కావడంతో నామినేషన్ కేంద్రాల వద్ద ఉన్న రద్దీని, ఏర్పాట్లను ఆయన నిశితంగా గమనించారు. చౌటుప్పల్ మండలంలోని చినకొండూరు, పంతంగి క్లస్టర్ పరిధిలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించి నామినేషన్ల ప్రక్రియ పనితీరును పరిశీలించారు. నామినేషన్లు దాఖలు చేయడానికి చివరి రోజు కావడంతో అధిక సంఖ్యలో అభ్యర్థులు తరలివచ్చి వరుసలో నిలబడి ఉన్నారు కాబట్టి చాలా జాగ్రత్తగా నామినేషన్లను స్వీకరించాలని అధికారులకు సూచించారు. సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ వేయడానికి వచ్చి వరుసలో ఉన్న అభ్యర్థులందరికీ చివరి వ్యక్తి నుండి మొదటి వ్యక్తి వరకు నంబర్ల వారీగా టోకెన్లను ఇచ్చి ఎంత సమయమైనా చివరి అభ్యర్థి వరకు నామినేషన్లను తీసుకోవాలని అధికారులకు తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ ముగిసే అంతవరకు కేంద్రాల వద్ద భద్రతను పటిష్టం చేయాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. సాయంత్రం 5 గంటల తర్వాత గ్రామ పంచాయతీ కార్యాలయం చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేసి, లోనికి ఎవరూ రాకుండా పటిష్టమైన బందోబస్తు నిర్వహించాలని కలెక్టర్ పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శేఖర్ రెడ్డి, ఎమ్మార్వో వీరబాయి, ఎంపీడీవో సందీప్ కుమార్, ఏసీపీ మధుసూదన్ రెడ్డి, సీఐ మన్మథ కుమార్ అధికారులు, ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.

# గ్రామ అభివృద్ధే ధ్యేయం

# ముక్కిడి తేజస్విని రాములు



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 5 :** సంగారెడ్డి జిల్లా, హత్నూర మండలంలోని చింతల్ చెరు గ్రామాలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ముక్కిడి తేజశ్విని, రాములు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. గెలుపే లాక్ష్యంగా పలు హామీలు గుప్పించారు. ప్రజల కొరకు నిత్యం అందుబాటులో ఎల్లప్పుడు ఉంటానని హామీ ఇచ్చారు. ప్రతి వార్డులో సి.సి రోడ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి వార్డులో అండర్ గ్రౌండ్ డ్రెనెజ్, మంచినీటి సమస్య పూర్తిగా పరిష్కరాం చేస్తా మన్నారు. వీధి దీపాలు, హెల్త్ క్యాంపులు నిర్వహిస్తానని అన్నారు. గ్రామానికి ఉచిత అంబులెన్సు బహుకరించబడును అని అన్నారు. గ్రామంలో బ్యాంకు సదుపాయం కలింగించెల కృషిచేస్తామని అన్నారు. గ్రామానికి ఆర్.ఒ. వాటర్ ఉచితంగా ఇస్తామన్నారు. ప్రతి వార్డులో సి.సి. కెమారాలు అమస్తామన్నారు. పెన్షన్ రాని వారికి పెన్షన్ లు వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులకు ఎటువంటి సమస్యలున్న పరిష్కరిస్తామని చెప్పారు. డ్వాక్రా గ్రూపు మహిళలకు భవనం నిర్మిస్తామని తెలిపారు. గ్రామంలో గ్రంథాలయం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో పచ్చదనం, పరిశుభ్రత అమలయ్యేలా చర్యలు చేపడుతున్నారు. గ్రామానికి వైకుంఠ రథం ఇస్తామన్నారు. చింతల్ చెరు పరిధినుండి కొనంపేట వరకు బటర్ఫ్లై లైట్స్ వెహిస్తామని అన్నారు. ప్రతి సంవత్సరం సొంత ఖర్చులతో క్రికెట్ టౌర్నమెంట్ నిర్వహిస్తామన్నారు. యువతకు క్రీడా మైదానం ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామని అన్నారు. గ్రామంలో అన్ని మతాలవారి పండుగలు ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. పెద్దలు అమ్మలు, అక్క చెల్లెమ్మలు, అన్న తమ్ముళు మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వందించగలరని ముక్కడి రాములు తేజశ్విని, ఓటర్లకు హామీలు గుప్పించారు.

# షావోమీ ఇండియా నుంచి రెడ్మీ 15సీ 5జీ ఆవిష్కరణ



**గచ్చిబౌలి ప్రభాత సూర్య :** షావోమీ ఇండియా సొగసైన డిజైన్, ఇమ్మర్సివ్ డిస్ప్లే, నమ్మదగిన పనితీరుతో కొత్త రెడ్మీ 15సీ 5జీ స్మార్ట్‌ఫోన్‌ను గచ్చిబౌలి లోని లే మెరిడియన్ హొటల్ లో శుక్రవారం విడుదల చేసింది. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు సందీప్ శర్మ, అభిలాష్ మాట్లాడుతూ 17.53 సెం.మీ. హెచ్‌డీం ఇమ్మర్సివ్ డిస్ప్లే, 120హెర్ట్జ్ అడాప్టివ్ సింక్, 50ఎంపీ ఏఐ డ్యూయల్ కెమెరా, శక్తివంతమైన 6000ఎంఏహెచ్ బ్యాటరీ, 33డబ్ల్యూ టర్బో ఛార్జింగ్, 10డబ్ల్యూ రివర్స్ ఛార్జింగ్ వంటి ఫీచర్లతో ఇది రోజువారీ పనులకు అనువుగా రూపొందించబడింది. మీడియాటెక్ డైమెన్సిటీ 6300 ప్రాసెసర్, 16జీబీ వరకు ర్యామ్ (మెమరీ ఎక్స్‌టెన్షన్‌తో), 1టిబి వరకు విస్తరించుకునే స్టోరేజ్, షావోమీ హైపర్ ఓఎస్2, గూగుల్ సర్కిల్ టు సెర్చ్, గూగుల్ జెమినీ, కాల్ సింక్, షేర్డ్ క్లిప్‌బోర్డ్ వంటి స్మార్ట్ ఫీచర్లు ఇందులో లభ్యమవుతాయి. 3డి క్వాడ్ కర్వ్డ్ బ్యాక్, ఫ్లోటింగ్ క్రేటర్ కెమెరా డిజైన్‌తో ఇది మూన్‌లైట్ బ్లూ, డస్క్ పర్పుల్, మిడ్‌నైట్ బ్లాక్ రంగుల్లో అందుబాటులోకి వచ్చింది. ఐపీ64 రేటింగ్, 200% వాల్యూమ్ బూస్ట్ వంటి మన్నిక, ఆడియో ప్రయోజనాలు కూడా కలవు. 4జీబీం128జీబీ మోడల్ ధర ?12,499, 6జీబీం128జీబీ ధర ?13,999, 8జీబీం128జీబీ ధర ?15,499గా నిర్ణయించారు.



## ఇరిగేషన్ అధికారికి వినతిపత్రం అందజేత

### కాల్వ పూడ్చిన నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలి...

### వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి

**చౌటుప్పల్.డిసెంబర్ 05. ప్రభాత సూర్య :** లక్కారం ఫీడర్ ఛానెల్ పేరు తో మల్కాపురం తెప్పల చెరువు నుండి గత ఉమ్మడి రాష్ట్ర మంత్రి దివంగత ఎలిమినేటి మాధవరెడ్డి హయాంలో తవ్విన వరద కాలువని తెప్పల చెరువు కింది భాగం ఇండస్ట్రీయల్ పార్క్ ఏరియా లో కాలువ పూడ్చివేసిన నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని శుక్రవారం వ్యవసా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఇరిగేషన్ ఈ ఈ మనోహర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆకుల ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ... గతంలో ఉన్న విదంగా కాలువ ఉండాలని పూడ్చివేసిన వారి పై చట్ట పరమైన చెర్యలు తీసుకొని మల్లి ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. మల్కాపురం, కైతాపురం, లక్కారం, చౌటుప్పల్ లకు ఈ గొలుసు కట్ట ద్వారా పై చెరువులు మొత్తం ఈ వరద కాలువ ద్వారానే నిండిన సందర్భాలు ఉన్నాయన్నారు. ఇటీవల వచ్చిన వర్షాలకు ఈ వరద కాలువ ద్వారానే ప్రస్తుతం ఈ నాలుగు చెరువులు నిండు కుండా లాగా ఉన్న విషయం గుర్తు చేశారు. కాబట్టి కాలువ పూడ్చిన నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని వినతిపత్రం ద్వారా ఇరిగేషన్ అధికారులను కోరారు . ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్ర సేన రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్, మునుగోడు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కంచరకుంట్ల రామ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గోపన బోయిన మహేష్ యాదవ్ లు ఉన్నారు.

## లక్ష్మంపల్లి లో మెగా పేరెంట్స్ సమావేశం

**శెట్టూరు, డిసెంబర్ 05(ప్రభాత సూర్య):** శెట్టూరు మండలంలోని లక్ష్మంపల్లి పంచాయతీలో జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు మెగా పేరెంట్స్ మీటింగ్ 3.0 కార్యక్రమంను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జనసేన పార్టీ తరపున జనసేన నాయకులు లక్ష్మణ్, రాజగోపాల్, తెలుగుదేశం పార్టీ నాయకులు బుజ్జప్ప, మరిస్వామి, ఖాదర్ వలీ, వీరభద్ర, స్కూల్ కమిటీ చైర్మన్ బాబు, విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు, టీచర్స్ పాల్గొనడం జరిగినది. ఇందులో భాగంగా అనేక సాంస్కృతిక కార్యక్రమాలు,ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది అన్నారు.




# 'క్లెయిమ్' ప్రక్రియను సజావుగా, వేగంగా చేయడమే మా లక్ష్యం....

### పాలసీబజార్ జాయింట్ గ్రూప్ సీఈఓ సర్భవీర్ సింగ.....

### ఘనంగా 'ఇన్సూరెన్స్ కా సూపర్ హీరో' వేడుక...







**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** 'క్లెయిమ్' ప్రక్రియను సజావుగా, వేగంగా చేయడం తమ లక్ష్యమని పాలసీబజార్ జాయింట్ గ్రూప్ సీఈఓ సర్భవీర్ సింగ్ తెలిపారు. హైదరాబాద్‌లో పాలసీబజార్ 'ఇన్సూరెన్స్ కా సూపర్ హీరో' నాలుగో ఎడిషన్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పాలిసీబజార్ కస్టమర్లు, నాన్-కస్టమర్లు ఇద్దరూ తిరస్కరణకు గురైన, నిలిచిపోయిన క్లెయిమ్‌లను పాలిసీబజార్ సహాయంతో మంజూరు చేయించుకున్న ఆశాజనక అనుభవాలు పంచుకున్నారు. ఈ కథలన్నీ పాలిసీబజార్ 'సూపర్ హీరోలు' అచంచలమైన పట్టుదల, నిబద్ధతతో పాటు మా ఇన్సూరర్ భాగస్వాముల సహకారంతో సాధ్యంచేశారు. వీరందరినీ 'ఇన్సూరెన్స్ కా సూపర్ హీరో' అవార్డులతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్టమర్ కష్టపడి సంపాదించిన డబ్బును ప్రీమియంగా చెల్లిస్తారన్నారు. అవసరానికి అందుతాయని ఆశిస్తారన్నారు. సాంకేతిక సమస్యల్లో చిక్కుకు పోవడాన్ని హర్చించరన్నారు. ప్రతి క్లెయిమ్ మా దృష్టిలో ఒక కుటుంబం దురదృష్టకర పరిస్థితిని, ఆసుపత్రి చేరికను, పెరుగుతున్న వైద్య ఖర్చులను సూచిస్తాయన్నారు. ఆ భారాన్ని తగ్గించడమే ఆరోగ్య బీమా ఉద్దేశమన్నారు. క్లెయిమ్ సమాధాన్ దివస్ వంటి కార్యక్రమాలు, ఫీల్డ్‌లో పని చేసే ప్రత్యేక క్లెయిమ్ సహాయక బృందాల ద్వారా వేల సంఖ్యలో నిలిచిపోయిన కేసులను మళ్లీ తెరవడం, కోట్ల రూపాయల విలువైన క్లెయిమ్‌లను విజయవంతంగా ప్రాసెస్ చేయడం వంటి కీలక సేవలు అందిస్తోందని పేర్కొన్నారు. ఈ చర్యలు వినియోగదారుల నమ్మకాన్ని మరింతగా పెంచిందన్నారు. క్లెయిమ్ ప్రాసెసింగ్‌లో ఉన్న ప్రమాణాలు మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాయని చెప్పారు. ఏ క్లెయిమ్ అన్యాయంగా తిరస్కరించబడకుండా లేదా నిలిచిపోకుండా చూస్తామన్నారు. ఈ సందర్భంగా కస్టమర్ మురళి తన అనుభవాన్ని పంచుకున్నారు. 'నా తండ్రికి స్టేజ్%-%4 క్యాన్సర్ ఉంది, 30కి పైగా హాస్పిటలైజేషన్లు జరిగాయి. మొదట మా క్లెయిమ్ తిరస్కరించబడింది. వెంటనే పాలసీబజార్ రంగంలోకి దిగింది. అవసరమైన పత్రాలు సేకరించింది. ప్రతి దానిని ఆమోదం పొందేలా చూసింది. పాలసీలోని అన్లిమిటెడ్ రిస్టోరేషన్ వల్ల రూ. 1.2 కోట్లకు పైగా ఖర్చైన చికిత్సలో అందులో 25 ఖరీదైన ఇమ్యూనోథెరపీ సెషన్లు కూడా పూర్తిగా కవరయ్యేలా చూసింది' అని తెలిపారు. ఈ సందర్భంగా మరొక కస్టమర్ మారెళ్ల శ్రీనివాసరావు తన అనుభవాన్ని పంచుకున్నారు. 'నాకు అక్యూట్ ఇస్కీమిక్ హార్ట్ డిసీజ్ వచ్చింది. అకస్మాత్తుగా ఎవల్యూషన్, సర్జరీ కోసం దాదాపు ఆరు లక్షలు అవసరం అయింది. రాత్రి సమయంలో ఆలస్యంగా పాలసీబజార్‌కు సమాచారం ఇచ్చినా వాళ్ల బృందం వెంటనే స్పందించింది. ఇన్సూరర్‌తో సమన్వయం చేస్తూ నాకు మార్గనిర్దేశం చేసింది. నిరంతర ఫాలోఅప్స్‌తో ప్రాథమిక, తుది క్లెయిమ్‌లు రెండూ త్వరగా ఆమోదం పొందాయి. ఆ అత్యవసర సమయంలో సజావుగా డిశ్చార్జ్ అయ్యేలా చూశారు' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాలసీ బజార్ ఫిన్‌టెక్ అధ్యక్షుడు రాజీవ్ గుప్తా మాట్లాడుతూ పాలసీబజార్‌లో మా విజయం ఎన్ని పాలసీలు విక్రయించామన్న సంఖ్యతో కాదని, అవసర సమయంలో ఎంత మంది పక్కన నిలబడ్డామన్నదే కొలమానమని పేర్కొన్నారు. ఎందుకంటే, ఈ రంగంలో ఒకే ఒక్క ప్రశ్న ముఖ్యమైందన్నారు. ఎవరైనా సహాయం కోసం చేతులు చాపినప్పుడు మనం నిజంగా వారి వద్దకు వెళ్లామా? అన్నది ముఖ్యమన్నారు. ఈరోజు ఈ కార్యక్రమంలో ఉన్న ప్రతి కథా ఆ ప్రశ్నకు సమాధానం 'అవును' అని చెప్పిందన్నారు. ఈ సందర్భంగా పాలిసీబజార్ హెల్త్ ఇన్సూరెన్స్ రెన్యూవల్స్ హెడ్ జితిన్ జైన్ మాట్లాడుతూ బీమాలో పెట్టుబడి పెట్టడానికి ప్రధాన కారణం క్లెయిమ్ కోసమేనన్నారు. సానుకూలమైన క్లెయిమ్ కథలు ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. ఆరోగ్య బీమాను తీసుకోవడానికి ప్రేరేపిస్తాయన్నారు. కస్టమర్ ప్రయాణంలో ప్రతి దశలోనూ పూర్తి స్థాయి బాధ్యత తీసుకుంటామన్నారు. ఏ క్లెయిమ్ అయిన అన్యాయంగా తిరస్కరించబడకుండా, నిలిచిపోకుండా చూసుకుంటామన్నారు. ఈ పరిస్థితుల్లో మానవీయ స్పర్శ ఎంత ముఖ్యమో తెలుసన్నారు. అందుకే పాలసీదారులకు అవసరం ఉన్నప్పుడల్లా మా బృందాలు ప్రత్యక్షంగా సహాయం చేస్తాయన్నారు. ఈ సందర్భంగా పాలిసీబజార్ డైరెక్టర్ సజ్జా ప్రవీణ్ చౌదరి మాట్లాడుతూ ఈ కార్యక్రమాలు వినియోగదారులకు బీమా వ్యవస్థపై నమ్మకాన్ని మరింత పెంచుతాయన్నారు. హైదరాబాద్‌లో ఆరోగ్య బీమా రెన్యూవల్ రేటు 80 శాతానికి పైగా ఉందన్నారు. ఇది దేశంలోనే అత్యధికమన్నారు. హైదరాబాద్‌లో 71 శాతం పాలసీదారులు ఐదు లక్షల కంటే ఎక్కువ బీమా మొత్తాన్ని కలిగి ఉన్నారన్నారు. ఇది దేశవ్యాప్తంగా 55 శాతంగా ఉందన్నారు. ఈ అవగాహన కుటుంబాలను అనుకోని పరిస్థితుల నుంచి రక్షిస్తాయన్నారు. ఆర్థిక ప్రణాళికలో ముందు చూపును ఇది సూచిస్తుందన్నారు. పాలసీదారుల ప్రయాణంలో అండగా నిలవడం, వారి విశ్వాసాన్ని నిలబెట్టడం మా అత్యంత ముఖ్యమైన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో కస్టమర్లు, నాన్ కస్టమర్లు తిరస్కరణకు గురైన, వివాదాస్పద క్లెయిమ్‌లను ఆమోదింపజేయడంలో పాలసీబజార్ ఎలా సహాయపడిందో తెలిపారు. ఇవన్నీ పాలిసీబజార్ సూపర్ హీరోల ధైర్యం, పట్టుదల, అంకితభావాన్ని ప్రతిబింబించాయి.

## భారతీయ ప్రాచీన వైద్య విధానాలకు పూర్వవైభవం తథ్యం: ఆలే శ్యామ్ కుమార్...

### అందుబాటులోకి హెూమియో, న్యూట్రిషనల్, యోగ, మ్యూజిక్ థెరపీలు....



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** భారత్ లో ప్రాచీన వైద్య విధానాలకు తిరిగి ఆదరణ లభిస్తుండటం శుభ సూచకమని అఖిల భారత ధర్మ జాగరణ సహ ప్రముఖ్ ఆలే శ్యామ్ కుమార్ పేర్కొన్నారు. కొండాపూర్ రాజరాజేశ్వర నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆయుఃవృద్ధి హెూమియోపతిక్ అండ్ వెల్‌నెస్ క్లీనిక్ ని ఆయన లాంఛనంగా ప్రారంభించి, సంస్థ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయుఃవృద్ధి వ్యవస్థాపకురాలు డాక్టర్ సింధు బైరవి, ఫైనాన్స్ డైరెక్టర్ మనోహరి, మ్యూజిక్ థెరపిస్ట్ వశిష్ట రామ్, సలహాదారులు చింతకింది గోవర్ధన్ గౌడ్ లను ఆలె శ్యామ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. శేరిలింగంపల్లి ప్రాంత వాసులకు అధునాతన హెూమియోపతి సేవలతో పాటు న్యూట్రిషనల్, యోగ, మ్యూజిక్ థెరపిలను అందుబాటులోకి తీసుకురావడం ఆహ్వానించదగ్గ విషయమని అన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండడానికి తగు జాగ్రత్త లు తీసుకోవాలని ఒకవేళ అనారోగ్యం బారిన పడ్డప్పుడు ప్రాథమిక దశలోనే ఆయుర్వేదం, హెూమియోపతి లాంటి సాంప్రదాయ వైద్యంను ఎంచుకోవాలని సూచించారు. భారతీయ జీవన విధానంలో ప్రాచీన వైద్య విధానాలు ఎన్నో అందుబాటులో ఉండేవని అందులో విశిష్టమైనది మ్యూజిక్ థెరపీ అని అన్నారు. రాగాలను ఉపయోగించి రోగాలను నయం చేసే ప్రాచీన పద్ధతి కాలక్రమంలో కనుమరుగైనప్పటికీ ఇటీవల మళ్లీ ప్రాధాన్యతను సంతరించుకోవడం గొప్ప విషయమని అన్నారు. కరోనా తర్వాత మన ప్రాచీన సాంప్రదాయ వైద్య విధానానికి తిరిగి ఆదరణ లభిస్తుండడం, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కడం మనకెంతో గర్వకారణమని అన్నారు. వెల్‌నెస్ సెంటర్ లోని వివిధ విభాగాలను అతిథులుగా విచ్చేసిన రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ నందకుమార్ యాదవ్, ఎస్ బీ ఐ రిటైర్డ్ ఏ జీ ఎమ్ బాల్ద అశోక్, యోగా శిక్షకులు, సీనియర్ జర్నలిస్ట్ పుట్ట వినయ్ కుమార్ గౌడ్, ప్రముఖ వ్యాపారవేత్త రాఘవేంద్రరావులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలు, ప్రజా, సంక్షేమ సంఘాల నాయకులు, స్థానికులు హెూమియో వైద్య ప్రియలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటమి గెలుపుకు పునాది


- ఆల్ ఇండియా టీచర్స్ ఫెడరేషన్ కార్యదర్శి చాలా రవి.....
- పిల్లలు ఆట, పాటలు, శాస్త్రీయ దృక్పథం పెంచుకోవాలి....
- ప్రశ్నించడం నేర్చుకుంటేనే కొత్త విషయం తెలుసుకుంటారు....
- సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో బాలోత్సవ సభ.....





**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** ఓటమి గెలుపుకు పునాది అని ఆల్ ఇండియా టీచర్స్ ఫెడరేషన్ కార్యదర్శి చాలా రవి అన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు వివిధ ప్రభుత్వ ప్రవేట్ స్కూల్లో ఆధ్వర్యంలో నిర్వహించిన బాలోత్సవ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో చుట్టుపక్కల స్కూల్ విద్యార్థుల తో రెండు రోజులపాటు సాంస్కృతిక కార్యక్రమాలు సైన్స్ రంగంలో వివిధ అంశాలపై నిర్వహించిన వ్యాసరచన ఉపన్యాస పోటీ తదితర అంశాలపై విద్యార్థులు పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అంత చేయడం చాలా సంతోషకరమైన విషయమని ఆయన అన్నారు. విద్యార్థులు నిరంతరం తమ చదువులో పరిసర ప్రాంతాలలో కొత్త విషయాలపై అవగాహన పెంచుకోవాలని అవగాహన పెంచుకున్నప్పుడే మరింత ముందుకు వెళ్తారని ఆయన తెలిపారు. అబ్దుల్ కలాం భగత్ సింగ్ సుందరయ్య లాంటి ఎంతోమంది ఈ దేశ బాలల భవిష్యత్తు కోసం శ్రమించి అనేక కలలు కన్నారని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ షేర్ లింగంపల్లి ఎం ఈ ఓ వెంకటయ్య, సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ప్రభాకర్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం ట్రస్టు సభ్యులు సాంబశివరావు , ప్రజా సంఘాల నాయకులు శోభన్, కృష్ణ విజ్ఞాన కేంద్రం సిబ్బంది అనిల్, రవి పాల్గొన్నారు.

# ప్రకృతి ప్రతీకారమా మనిషి స్వయంకృతాపరాదమా

## అభివృద్ధి పేరిట విధ్వంసం స్వార్థంతో భవిష్యత్తు అంధకారం





**అనంతపురం, డిసెంబర్ 05(ప్రభాత సూర్య):** మనిషి పురోగతికి పరుగులు తీస్తున్నాడు. ఎత్తైన భవనాలు నిర్మిస్తూ, ఆకాశాన్ని తాకే కలలు కంటున్నాడు. కానీ విచారకరమేమిటంటే, ఈ 'అభివృద్ధి' మాటున భూమిని విపరీతంగా దోచుకుంటూ, మనకు జీవం ఇచ్చిన ప్రకృతినే నాశనం చేస్తున్నాడు.మనం నేడు ఎదుర్కొంటున్న అతివృష్టి (అధిక వర్షాలు), అనావృష్టి (కరువు), భయంకరమైన వరదలు, వడగాలులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు... ఇవేవీ ప్రకృతి మనపై చూపుతున్న కోపం కాదు. ఇవన్నీ మన స్వార్థానికి, నిర్లక్ష్యానికి ప్రతిఫలాలు. ప్రకృతిని మనం భాగస్వామిగా చూడకుండా, కేవలం వినియోగించే వస్తువుగా చూస్తున్నాం. అదే ఇప్పుడు విపత్తుల రూపంలో మన కళ్ల ముందు విధ్వంసం సృష్టిస్తోంది.

**భయపెట్టే వాస్తవాలు మన భవిష్యత్తు ఎక్కడికి ?**

గత మూడు దశాబ్దాలలో భారతదేశంలో ప్రకృతి విపత్తుల కారణంగా 80,000 మందికి పైగా మరణించారు. దాదాపు రూ. 50 లక్షల కోట్లకు పైగా ఆర్థిక నష్టం వాటిల్లింది. ఈ గణాంకాలు పరిస్థితి ఎంత ఆందోళనకరంగా ఉందో తెలియజేస్తున్నాయి. ప్రపంచంలో ప్రకృతి విపత్తులకు అత్యంత ప్రభావిత దేశాలలో భారత్ నాలుగో స్థానంలో ఉంది. వందేళ్లలో సగటు ఉష్ణోగ్రత 1.2°C పెరగడం, వేడి తరంగాలు, వర్షాల అసమతుల్యత, ఊహించని వరదలు... ఇవన్నీ కూడా మనిషి సృష్టిస్తున్న వినాశకానికి నిదర్శనాలు. ఈ సంఖ్యలు కేవలం లెక్కలు కావు, మనిషి చేస్తున్న తప్పిదాలకు సాక్ష్యాలు. ప్రకృతిని మనం నాశనం చేస్తే, అది మన జీవనాధారాన్నే నాశనం చేస్తుంది.

**మనిషి చేస్తున్న విధ్వంసకర పనులు**

అడవుల నరికివేత: ఏటా 15 లక్షల హెక్టార్ల అడవులు నరికివేయబడుతున్నాయి. అడవులు తగ్గితే వర్షాలు తగ్గుతాయి అనే సత్యాన్ని మనం విస్మరించాం.

కాలుష్యం: ఢిల్లీ, హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాలు కాంక్రీట్ అడవులుగా మారి కాలుష్యాన్ని విపరీతంగా పెంచుతున్నాయి, ఊపిరాడకుండా చేస్తున్నాయి.

**నీటి సంక్షోభం :** భూగర్భ జలాలు 30% తగ్గిపోయాయి.

**ప్లాస్టిక్ విషం:** లక్షల టన్నుల ప్లాస్టిక్ భూమిని, నదులను, సముద్రాలను విషపూరితం చేస్తోంది. భూమిని దోచుకునే పనిలో పడ్డాం కానీ, దాన్ని తిరిగి సారవంతం చేసే బాధ్యతను పూర్తిగా మరిచిపోయాం. ప్రకృతి కోపానికి మొదట బలి అయ్యేది అన్నదాతే వాతావరణంలో అకస్మాత్తుగా వచ్చే మార్పులకు అందరికంటే ఎక్కువగా నష్టపోయేది మన రైతన్నే. సకాలంలో వర్షం లేకపోవడం, ఒక్కసారిగా ముంచెత్తే వరదలు, పంట నష్టం, రుణభారం, నిరాశ... ఇవన్నీ రైతు జీవనాన్ని నాశనం చేస్తున్నాయి.

**ఇది కేవలం రైతు సమస్య కాదు మనందరి నిర్లక్ష్యానికి శిక్ష.**

రైతు బతకాలంటే ప్రకృతి బతకాలి. ప్రకృతిని నాశనం చేస్తే మనిషికి మనుగడ ఉండదు అని ప్రతి ఒక్కరూ గ్రహించాలి. మార్పు మనలోంచే రావాలి ప్రకృతిని కాపాడటం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యత. ఇప్పటికైనా మేల్కొకపోతే భవిష్యత్తు అంధకారమే.

**మనం ఆచరించవలసిన కొన్ని చర్యలు:**

**హరిత ఉద్యమంలో భాగం కావాలి:** ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి, దాన్ని పెంచి పెద్ద చెట్టుగా మార్చాలి. కేవలం నాటడం కాదు, దానిని కాపాడుకోవడం మన బాధ్యత.

**ప్లాస్టిక్ నిషేధం:** ప్లాస్టిక్ సంచులు, ప్యాకేజింగ్‌ను పూర్తిగా నిషేధించాలి. తిరిగి వాడుకోదగిన వస్తువులకు అలవాటు పడాలి.

**నీటి సంరక్షణ:** ప్రతి ఇంట్లో వర్షపు నీటి నిల్వ (రెయిన్ హార్వెస్టింగ్) గుంతలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి. దీనివల్ల భూగర్భ జలాలు పెరుగుతాయి. నదులు, చెరువులను కాపాడడం ద్వారా భవిష్యత్తు తరాలకు నీటి భద్రత సాధ్యమవుతుంది.

**సుస్థిర శక్తి:** సౌరశక్తి, పవనశక్తి వంటి పునరుత్పాదక శక్తి వినియోగాన్ని పెంచాలి. అప్పుడే పర్యావరణానికి హాని కలగకుండా అభివృద్ధి సాధ్యమవుతుంది.

**సేంద్రీయ వ్యవసాయం:** భూమి ఆరోగ్యాన్ని కాపాడే పద్ధతులను అమలు చేయాలి. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, జీవ ఎరువులు, సేంద్రీయ వ్యవసాయ విధానాలను ప్రోత్సహించాలి. ప్రకృతిపై మనిషి ఆధిపత్యం చెలాయించాలనుకోవడం కాదుబీ ప్రకృతిని ప్రేమించడం, పరిరక్షించడం మరియు ప్రకృతితో కలిసి జీవించడం నేర్చుకోవాలి. అప్పుడే భావితరాలకు ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించగలం.



**నేచర్ లేనిదే ఫ్యూచర్ లేదు.**

**జి. అజయ్ కుమార్**
**వ్యవసాయ నిపుణులు**

## ఒక్క ఛాన్స్ ఇస్తే తిరుమలాపురం గ్రామాన్ని రూపురేఖలు మారుస్తా

### బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కమ్మదన ప్రవీణ్



**ఖమ్మం ( సూర్య ప్రతినిధి ):** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం తిరుమలాపురం గ్రామం బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కమ్మదన ప్రవీణ్ బరిలో ఉన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు సర్పంచ్ గా ఒక్క ఛాన్స్ ఇస్తే తిరుమలపురం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని తెలిపారు.గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన మినరల్ వాటర్ అందిస్తానని ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేకూరేలా కృషి చేస్తానని గ్రామంలో అన్ని రోడ్లు సిసి రోడ్లుగా మారుస్తానని తెలిపారు.

## మండ్రాజుపల్లిలో స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా గోగులోతు శివకృష్ణ


### ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా



**ఖమ్మం( సూర్య ప్రతినిధి ):** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం మండ్రాజుపల్లి గ్రామంలో స్వతంత్ర అభ్యర్థిగా గుగులోతు శివ కృష్ణ బరిలో ఉన్నారు. ఉన్నత విద్యావంతుడిగా గతంలో గ్రామ సర్పంచిగా పనిచేసిన అనుభవం ఉన్నది. దీంతో మరోసారి మండ్రాజుపల్లి గ్రామ ప్రజలు తనని ఆశీర్వదించాలని కోరుతున్నారు. తనకు సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామ ప్రజలందరికీ ఉచితంగా మినరల్ వాటర్ అందిస్తానని నిరుపేదలకు ప్లాట్లు పంపిణీకి కృషి చేస్తానని పేదల పెళ్లిళ్లకు తన సొంత ఖర్చులతో ఆర్థిక సహాయం అందిస్తానని గ్రామంలో గ్రంథాలయం లో కాంపిటేటివ్ బుక్స్ అందుబాటులో తెస్తానని గ్రామ ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తానని తెలిపారు.

## అంతర్జాతీయ స్వచ్ఛంద దినోత్సవ సందర్బంగా డెలివరీ మహిళ కి సకాలంలో 14 వ సారి ఏ పాజిటివ్ రక్త దానం చేసిన ఐటిఐ టీచర్ ...

### రక్తదానానికి ముందుకు రండి..








**కరీంనగర్, డిసెంబర్ 05(ప్రభాత సూర్య):** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ద్వారకా మాయి ప్రవేట్ వైద్యశాలలో లావణ్య మొద్దముపురు గ్రామా నికి చెందిన డెలివరీ మహిళకి అత్యవసరంగా ఏ పాజిటివ్ ఫ్రెష్ రక్తం అవసరమని వారి కుటుంబ సభ్యులు గాలిపేల్లి కుమార్ ను సంప్రదించడంతో పెద్దపల్లి లో ఐటిఐ టీచర్ గా విధులు నిర్వహిస్తూన్నా, అనిల్ కుమార్ కి కాల్ చేసి తెలుపగ డ్యూటీ లో పర్మిషన్ తీసుకుని కరీంనగర్ కు వచ్చి సకాలంలో రక్తం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ నాతో పాటు ఆదాయం, లాభాపేక్ష లేకుండా సామాజిక ప్రగతికి సాయం అందించి చేదోడుగా నిలుస్తున్న స్వచ్ఛంద సంస్థలకు-కార్యకర్తలకు సేవామూర్తులందరికీ, నా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. ఒకరి రక్తదానం ముగ్గురుకి ప్రాణదానం ఆరోగ్యంగా ఉన్న ప్రతీ ఒక్కరు 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వరకు రక్తదానం చేయవచ్చు, పురుషులు ప్రతీ మూడు నెలలకు, మహిళలు ప్రతీ నాలుగు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చు, అలాగే ప్రతీ 15 రోజులకు (సింగిల్ డోనర్ ప్లేట్ లెట్స్ ) దానం చేయవచ్చు. రక్తదానం చేయండి ప్రాణదాతలు అవ్వండి



## ఘనంగా అయ్యప్ప స్వామి మహాపడిపూజ



**గండిపేట్, : సూర్య ప్రతినిధి:** అయ్యప్ప స్వామి కరుణ కటాక్షాలతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని నార్సింగి మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్ అన్నారు. బండ్లగూడ జాగీర్ గంధంగూడ గ్రామంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో నార్సింగి మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమం భూపాల్ గురుస్వామి నవీన్ గురుస్వామి బాబు గురుస్వామి అశోక్ గురుస్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రమేష్, రాజు, సాయి, శ్రీనివాస్, అంకం శ్రీనివాస్, అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 5:** ఈ నెల 8,9 వ తేదీలలో ఫ్యూచర్ సిటీ వేదిక గా జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమ ఏర్పాటు పనులను టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబులు గ్లోబల్ సమ్మిట్ ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో అందుకు అనుగునంగా ఏర్పాట్లు చేయాలని ఆమె అధికారులకు సూచించారు. ఫ్యూచర్ సిటీ లో గ్లోబల్ సమ్మిట్ జరిగే ప్రాంతాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వెయ్యి మందికి పైగా గ్లోబల్ డెలిగేట్స్ , 500 కు పైగా కంపెనీ ప్రతినిధులు హాజరుకానుండటం తో వారికి ఎలాంటి ఇబ్బంది కాకుండా ఏర్పాట్లు ఉండాలని ఆమె అధికారులను సూచించారు. ఈ కార్యక్రమం లో టీఎస్ఐఐసి ఎండి శశాంక్, సీఈ రవి కుమార్, ఈడి పవన్ , పలువురు ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు , పరిశ్రమల శాఖ అధికారులు పాల్గొన్నారు.



## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

### గ్రామ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

### సర్పంచి అభ్యర్థి బండమీది రాజు ఇంటింటి ప్రచారం..

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్05:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం గోవింద్ రాజ్ పల్లిలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి బండమీది రాజు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.మన ఊరు అభివృద్ధికోసం మరోసారి అవకాశం ఇవ్వండి అని ఓటర్లను కోరారు.గ్రామాభివృద్ధి,అలాగే ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అంటూ ప్రతి ఇంటికి తిరిగారు. ఈ సందర్భంగా సర్పంచి అభ్యర్థి బండమీది రాజు మాట్లాడుతూ మరొక్క సారి సర్పంచిగా అవకాశం ఇచ్చి గెలిపిస్తే గ్రామాన్ని అన్నివిధాల అభి వృద్ధి చేసి చూపిస్తా నని ఓటర్లను అభ్యర్థించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉంది కావున నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి సహకారంతో గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపిస్తా నన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కృష్ణా గౌడ్, పెంటా రెడ్డి,అశోక్,రాములు, షేక్ లతీఫ్, శంకర్,పి.బాలేష్,ఎం.నాగేష్, గోపాల్,రాజు,బి.శంకరయ్య, హెచ్.అశోక్,బి. సునీత, కే.కవిత,వి. లక్ష్మీ, వి.సంతోష,పి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## దాసరి శ్రీనివాస్ రావు, మైనేని ప్రసన్న ల జ్ఞాపకార్ధంగా నేడు 25 ప్రత్యేక సేవా కార్యక్రమం

### ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

### మైత్రి కన్స్ట్రక్షన్స్ ఏండి, సీనియర్ జర్నలిస్ట్ దాసరి రాహుల్ ప్రదీప్



**కూకట్ పల్లి, డిసెంబర్ 05 (ప్రభాత సూర్య) :** నేడు భాగ్యనగర్ కాలనీ లోని ఆంధ్రప్రభ కార్యాలయం వద్ద జరగనున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మైత్రి కన్స్ట్రక్షన్స్ ఏండి, సీనియర్ జర్నలిస్ట్ దాసరి రాహుల్ ప్రదీప్ ఓ ప్రకటనలో తెలిపారు. దాసరి శ్రీనివాస్ రావు, మైనేని ప్రసన్న ల జ్ఞాపకార్ధంగా ప్రతి శనివారం అన్నదాన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, నేటితో 25వ శనివారంగా ప్రత్యేక సేవ కార్యక్రమాన్ని నిర్వహించాలనే సంకల్పంతో ప్రత్యేకంగా ప్రజల కంటి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని గ్లోబల్ ఐ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరంను నిర్వహిస్తున్నామని రాహుల్ ప్రదీప్ తెలిపారు. ఈ శిబిరంలో సమగ్ర కంటి పరీక్షలు, దృష్టి శక్తి తనిఖీ, గ్లాకోమా, కంటిచూపు తగ్గుదల వంటి సమస్యల గుర్తింపు, ప్రాథమిక చికిత్సలు, అలాగే అవసరమైతే తదుపరి వైద్య సూచనలు, తక్కువ దృష్టి ఉన్నవారికి ప్రత్యేక కౌన్సిలింగ్ వంటి సేవలు పూర్తిగా ఉచితంగా అందించబడతాయని అన్నారు. ప్రజల ఆరోగ్యం, ముఖ్యంగా కంటి ఆరోగ్యం అత్యంత ముఖ్యమని భావిస్తూ, మా సేవా ప్రయాణంలో ఈ శిబిరం మరో ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని, సమీప ప్రాంత ప్రజలు, వయోజనులు, మహిళలు, యువతుఅవసరం ఉన్న ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని ప్రయోజనం పొందాలని రాహుల్ ప్రదీప్ మనస్ఫూర్తిగా కోరారు.

## ఆర్జీఐ ఎయిర్ పోర్ట్ లో పరిస్థితులను సమీక్షించిన సైబరాబాద్ పోలీసులు.....



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** ఇండిగో విమానాల రద్దు, అంతరాయులపై ప్రయాణికులలో నెలకొన్న ఆందోళన నేపథ్యంలో శంషాబాద్ డీసీపీ బి.రాజేష్, అదనపు డీసీపీ కె.పూర్ణచందర్ రావు, ఏసీపీ వి.శ్రీకాంత్ గౌడ్, ఆర్జీఐఏ ఔట్‌పోస్ట్ ఇన్‌స్పెక్టర్ సంపతి కనకయ్య శుక్రవారం రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని సందర్శించారు. ఇండిగో విమానాల రద్దు, విమాన కార్యకలాపాల్లో వచ్చిన అంతరాయాలపై అధికారులు ఇండిగో రీజినల్ మేనేజర్‌తో సమావేశమై వివరాలు తెలుసుకున్నారు. సమస్యను అత్యవసర ప్రాధాన్యతతో పరిష్కరించే లా తక్షణ చర్యలు తీసుకుంటున్నామని, త్వరలోనే సాధారణ సేవలు పునరుద్ధరించనున్నామని రీజినల్ మేనేజర్ డీసీపీకి వివరించారు. అనంతరం డిసిపి సిబ్బందితో కలిసి ఇండిగో చెకిన్ కౌంటర్లు, డిపార్చర్ జోన్, బోర్డింగ్ గేట్లు, బస్ గేట్లను పరిశీలించారు. ప్రయాణికుల రాకపోకలు, సిబ్బంది నియామకాలను సమీక్షించి ప్రస్తుత పరిస్థితి పై ఆరా తీశారు. ప్రయాణికుల సౌకర్యం దృష్ట్యా, పీక్ అవర్స్‌లో, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆర్జీఐఏ అవుట్ పోస్ట్ ఇన్ స్పెక్టర్ సంపతి కనకయ్య ను ఆదేశించారు. సమస్య పరిష్కారమయ్యే వరకూ ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని డిసిపి తెలిపారు.

## అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం

### మారుమోగిన అయ్యప్ప ఆలయం





**పెబ్బేరు డిసెంబర్ 5 ప్రభాత సూర్య:** శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో కార్తీక మాసం మొదటి రోజు నుంచి దీక్షలు తీసుకున్న స్వాములు నేటికీ మండల కాలం పూర్తిచేసుకుని 140 మంది అయ్యప్ప స్వాములు ఇరుముడితో శబరిమలై బయలుదేరారు. శుక్రవారం ఉదయం అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గురుస్వాముల ఆధ్వర్యంలో మణికంఠ ల నుంచి ఇరుముడి కార్యక్రమం ప్రారంభమైన తర్వాత కన్నెస్వాములు, కత్తి స్వాములు, గంటస్వాములతో పాటు గురుస్వాములు ఇరుముడి కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. దాదాపుగా 4000 మంది భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఏటలాగే ఈ సంవత్సరం కూడా మాలధారణ స్వాములు పెరగడంతో ఇరుముడి కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున రావడంతో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో. ఆలయ కమిటీ సభ్యులు. అయ్యప్ప స్వాములు. భక్తులు పాల్గొన్నారు.

## వ్యవసాయ వర్సిటీలో ఉన్నతాధికారులకు ఘనంగా సన్మానం





**గండిపేట్, సూర్య ప్రతినిధి:** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పిజీడీన్ స్టడీస్ గా నియమితులైన డాక్టర్ కేబీ ఈశ్వరి, తెలంగాణ అగ్రికల్చరల్ సైంటిస్ట్ అసోసియేషన్ (టాసా) ఉపాధ్యక్షులుగా నియమితులైన డాక్టర్ జె కమలాకర్ లను శుక్రవారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) నాయకులు, వివిధ పార్టీలలో ఉన్న మాదిగ నాయకులు కలసి షాలువా, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మాదిగ విద్యార్థులకు, ఉద్యోగుల కు, అధ్యాపకులకు, కార్మికులకు ఉన్నతాధికా రులు అండగా నిలవాలని కోరారు. అదే సమయంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, వివిధ పార్టీలలో ఉన్న మాదిగ నాయకులు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న మాదిగ సామాజిక వర్గాల అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి అండగా ఉంటారన్నారని తెలిపారు. విశ్వ విద్యాలయం మాదిగ సామాజిక వర్గాలు అధికారులు, ఉద్యోగులు, కార్మికులకు ఎమ్మార్పీఎస్ నాయకులు ఎప్పుడు అండగా ఉంటారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వనం నర్సింహా మాదిగ హామీ ఇచ్చారు. విశ్వ విద్యాలయం లో మాదిగ అధికారులు, ఉద్యోగులు, కార్మికుల పట్ల పక్ష వైఖరి అవలంభిస్తే సహించభోమన్నారు. కేబీ ఈశ్వరి, డాక్టర్ జే.కమలాకర్ లను సన్మానించిన వారిలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు వనం నరసింహ మాదిగ, క్యాసారం శంకర్ రావు మాదిగ, నాన్నగారి రామచందర్ మాదిగ, బీసీ, ఎస్సీ, ఎస్టీ చైతన్య వేదిక ఛైర్మన్ కె. హరినాథ్, కాంగ్రెస్ పార్టీ మైలార్ దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు నత్తి ధనుంజయ, సీనియర్ నాయకులు పలుగు చెరువు మహేష్, పి జీవన్ దాస్, అనుముల జాన్ పాల్, గోల్కొండ యాదయ్య, నవ జ్యోతి యూత్ క్లబ్ అధ్యక్షుడు మంగలారం శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు ఎడ్ల కాడి సూర్యం, వీర్లపల్లి నవీన్ కుమార్, జర్నలిస్టు సంఘాల నాయకులు అప్పారెడ్డి గూడెం భీమయ్య, పి.వెంకటేష్, ఎం బాలసుబ్రమణ్యం, ఆరింట్ల విశాల్, సురేష్, రాధాకృష్ణ, వ్యవసాయ విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఎం.రాజులు పాల్గొన్నారు.

## సీఐటీయూ జిల్లా నాయకుడు పెండ్యాల బ్రహ్మయ్య మృతి పార్టీకి తీరని లోటు

### తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెండ్యాల బ్రహ్మయ్య



**గండిపేట్, సూర్య ప్రతినిధి:** సీఐటీయూ జిల్లా నాయకుడు పెండ్యాల బ్రహ్మయ్య మృతి పార్టీకి తీరని లోటని సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెండ్యాల బ్రహ్మయ్య అన్నారు. సిఐటియు రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ హాజరై మాట్లాడుతూ.. పెండ్యాల బ్రహ్మయ్య మరణం పార్టీకి తీరనిలోటని అన్నారు. బ్రహ్మయ్య చిన్న వయసు నుండి ప్రజలు కార్మికులు సామాజిక పోరాటాలలో చురుగ్గా పాల్గొని అంచెలంచెలుగా పోరాటాలు చేస్తూ ఎదిగిన నాయకుడని అన్నారు. ఇటీవల అనారోగ్య కారణంతో చనిపోయారని వివరించారు. రంగారెడ్డి జిల్లాలో అనేక రంగాల కార్మికుల సమస్యలు ఎక్కడ ఉన్న నిరంతరం అక్కడికి వాలిపోయి వారి సమస్యల పరిష్కారం కోసం కార్మికులకు కనీస వేతనాలు ఈఎస్ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత, కార్మిక చట్టాలు అవగాహనతో అనేక వ్యాసాలు రాసేవాడని, దీంతోపాటు మంచి కళాకారుడు పాటల రూపంలో తన సొంతంగా రాసి ప్రజా వ్యతిరేక విధానాలను తెలియజేస్తూ కార్మికులను చైతన్యం చేస్తున్న నాయకుడు జిల్లాలో అన్ని మండలాలలో సంతాప సభలు కార్యక్రమాలు చేయాలని, పెండ్యాల బ్రహ్మయ్య స్ఫూర్తిని రంగారెడ్డి జిల్లాలో ఉన్న కార్మికులు, కార్మిక నాయకులు వారి బాటలో నడుస్తూ నిరంతరం కార్మికుల అభివృద్ధికి వారి శ్రేయస్ కోసం మీరందరూ ముందుండి పనిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జాజాల రుద్ర కుమార్, ఎం చంద్రమోహన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ రామ్ మోహన్ రావు, మల్లెపాక వీరయ్య, సహాయ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు పార్వతి, స్వప్న, లత, చుక్క మోహన్, పిస్కే భాస్కర్, కాలే రాజు, కార్మికులు ప్రవీణ్, సచిన్, శశికాంత్, దత్తు, ఇమ్రాన్, టి వెంకటేష్ గౌడ్, రాము, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ, భిక్ష

### పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



**గండిపేట్,. : సూర్య ప్రతినిధి:** అయ్యప్ప స్వామి కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్ దేవ్ డివిజన్ మైలార్ దేవ్ పల్లి ఓల్డ్ విలేజ్లో యాదగిరి గురు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ గురు స్వామి, అయ్యప్ప మహా పడి పూజ, అన్న ప్రసాదం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి వేద మంత్రోచరణలు, స్వామి వారి నామ స్మరణతో అంగరంగ వైభవంగా మహాపడి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అయ్యప్పస్వామి చల్లని ఆశీస్సులు దీవెనలు, ప్రజలందరూ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, పాడి పంటలు జీవితాంతం ఆనందంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్, గురుస్వాములు యాదగిరి గురుస్వామి, రాజు గురుస్వామి, గురు స్వామి గణేశ్ ముదిరాజ్, శ్రవణ్ స్వామి, లాలూ స్వామి, వెంకట్ స్వామి, రావుల భాస్కర్, బబ్లూ, మణికంఠ స్వామి, వెంకట్, ఎన్ను శంకర్ రెడ్డి, అభిలాష్, ప్రణయ్, లడ్డు, రాకేష్, విశాల్, డివిజన్ పరిధిలోని సన్నిధానం స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మూడో విడత నామినేషన్ల ప్రక్రియ

**పెబ్బేరు డిసెంబర్ 5 ప్రభాత సూర్య:** గ్రామ పంచాయతీ ఎన్నికలకు మూడో విడత నామినేషన్ల ప్రక్రియ బుధవారం ప్రారంభం కాగా శుక్రవారం గడువు ముగిసింది. మూడో విడతలో పెబ్బేరు మండలంలోని 20 గ్రామ పంచాయతీలకు సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.ఈ నెల 17న మూడో విడత పోలింగ్ జరగనుంది. అటు మూడో విడత ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు గ్రామాలలో ప్రచారంలో జోరు పెంచారు. ఓటర్లపై హామీల వర్షం కురిపిస్తున్నారు. ఈ నెల 17న తొలి విడత పోలింగ్ జరగనుంది. పెబ్బేరు మండలంలో రంగపురం గ్రామంలో రైతు వేదికలో జరిగిన నామినేషన్ల ప్రక్రియ ఎస్ఐ యుగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మరియు అధికారుల సమక్షంలో ప్రశాంతంగా జరిగినట్లు. అధికారులు తెలిపారు







# ప్రచారంలో దూసుకుపోతున్న బిజెపి బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులు

## సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 5:** నర్సాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా బిజెపి పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకోవడం కోసం ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మురళీధర్ యాదవ్, రఘువీరా రెడ్డి లు ఇద్దరు కలిసి హత్నూర మండలంలోని నవాబ్పేట్ గ్రామంలోని ఎరుకల మంజుల సర్పంచ్ అభ్యర్థికి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. చీకుమాదురు గ్రామంలో బిజెపి సర్పంచ్ అభ్యర్థి కల్పన శ్రీశైలం తరపున ప్రచారం నిర్వహించారు. సిర్సూర్ గ్రామంలో చంద్రమోహన్ రెడ్డికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేసిన నిధుల కోసం వారు ప్రచారంలో తెలిపారు. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో హైవే రోడ్లు, మెడికల్ కాలేజీలు, రైల్వే లైన్లు, ఉచిత గ్యాస్ పంపిణీ, గ్రామపంచాయతీలో సీసీ రోడ్లు, పల్లె ప్రకృతి వనాలు, స్మశాన వాటికలు లాంటి ఎన్నో పథకాలను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని వారు తెలిపారు. అందుకే బిజెపి పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు నివ్వాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ యాదవ్, రఘువీర్ రెడ్డిలు ఓటర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మెదక్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సంఘసాని సురేష్, మాజీ కౌన్సిలర్ గోడ రాజేందర్, బిజెపి హత్నూర మండల కార్యదర్శి తోటరాజు, నవాబ్ పేట గ్రామ బిజెపి నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా.. ఆశీర్వదించి గెలిపించండి

### సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 05( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి శుక్రవారం వార్డ్ మెంబర్ అభ్యర్థులు, ప్రజలతో భారీ ర్యాలీగా బయలుదేరి నామినేషన్ ను దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నారాయణపురం గ్రామ ప్రజల ఆశీర్వదిస్తే ప్రజల నమ్మకన్ని వమ్ము చేయకుండా గ్రామంలో బాధ్యతాయుతమైన పాలనందిస్తానని తెలిపారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం అధికార పార్టీని గెలిపించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ నిరంతరం ప్రజాసేవ కొరకు కృషి చేస్తానని అన్నారు. ఆర్థికంగా, రాజకీయంగా ముందుండి సమాజ సేవ చేయడానికి, గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి తనకు ఒక అవకాశం ఇవ్వాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా

### నేరడ గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి వీరమల్ల అరుణ్



**చిట్యాల, డిసెంబర్ 05( ప్రభుత్వ సూర్య):** చిట్యాల మండలం నేరడ గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా ప్రజలు ఆదరించి గెలిపిస్తే ఎల్లప్పుడు అండగా ఉండి సేవ చేస్తానని అన్నారు. ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన ఉందని ఒక్క అవకాశం ఇస్తే నేరడ గ్రామ రూపురేఖలు మారుస్తానని నేరడ స్వతంత్ర గ్రామ సర్పంచ్ అభ్యర్థి వీరమల్ల అరుణ్ అన్నారు. గురువారం ఆయన నేరడ గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను మీ ఇంటి పెద్ద కొడుకుగా వచ్చాను.. నన్ను ఆశీర్వదించి ఓటేయండి.. మీ అందరి చల్లని దీవెనలే నాకు శ్రీరామరక్ష' అన్నారు. సర్పంచ్ గా తాను పోటీలో ఉన్నానని గ్రామ ప్రజలు. పెద్దలు పెద్ద మనసుతో ఆలోచించి ఓటు వేసి గెలిపిస్తే 24 గంటలు గ్రామస్తులకు సేవ చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటిని దశలవారీగా పూర్తి చేసి గ్రామాన్ని జిల్లాలోని ఆదర్శవంతంగా అభివృద్ధి చేయడానికి కంకనం కట్టుకున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా తాను పనిచేస్తానని పేర్కొన్నారు. ప్రజలు ఓటు వేసి గెలిపిస్తే వాటిని సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల అప్పుడు కొంతమంది రాజకీయ నాయకులు ఓట్ల కోసం వస్తుంటారని. ఎలాంటి స్వార్థ ప్రయోజనాలు లేవని. ఈ విషయం గ్రామస్తుల అందరికీ తెలుసునని ప్రజల ఆశీర్వాదంతో తాను గెలిస్తే అన్ని వర్గాల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేసే భాగ్యం కల్పించాలని ఆయన పేర్కొన్నారు. నా యొక్క గుర్తు ఫుట్ బాల్ సీరియల్ నెంబర్ 4 గా నియమించారు అని స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి వీరమల్ల అరుణ్ తెలిపారు

# ఏకపక్షం అవుతున్న పంచాయితీ ఎన్నికలు

హైదరాబాద్: తెలంగాణలో పంచాయతీ పోరు పీక్ స్టేజ్ కి చేరింది. నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో ఇక ఏకగ్రీవాలపై రాజకీయ పార్టీల నాయకులతో పాటు గ్రామ పెద్దలు ప్రత్యేక దృష్టి పెట్టారు. ప్రలోభాలకు, వేలం పాటలకు తావు లేకుండా అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టడంతో రహస్యమంతనాలు గ్రామ అభివృద్ధి పేరుతో ఇప్పటికే పలు గ్రామాల సర్పంచ్ పదవులు, వార్డులు ఏకగ్రీవమయ్యాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 1224 గ్రామ పంచాయితీలు ఉండగా తొలి విడత పోలింగ్ జరిగే 398 గ్రామాల్లో సర్పంచ్, వార్డులకు ఒక్కొక్క నామినేషన్ వచ్చిన 20 గ్రామాల సర్పంచ్ లు, 1045 వార్డులు ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. తొలి విడతలో 8 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ తోపాటు వార్డులన్ని ఏకగ్రీవం కావడంతో అక్కడ ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. అత్యధికంగా రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో ఏడు గ్రామపంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. కోనరావుపేట మండలంలో రెండు పంచాయితీల సర్పంచులు వార్డు సభ్యులు ఏకగ్రీవం అయ్యారు. కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం దేశాయిపేట పంచాయతీ మొత్తం, పెద్దకుర్మపల్లి సర్పంచ్ తో పాటు కొన్ని వార్డులు రామడుగు మండలం శ్రీరాములపల్లి సర్పంచ్ ఏకగ్రీవం అయింది. పెద్దపల్లి జిల్లాలోని మంథని మండలం తోటగోపయ్యపల్లి సర్పంచ్ తోపాటు అన్ని వార్డులు, మైదుపల్లి, నాగారం, రామగిరి మండలం చందనాపూర్ లో సర్పంచ్ లు ఏకగ్రీవం అయ్యారు. జగిత్యాల జిల్లాలో ఇబ్రహీంపట్నం మండలం మూలరాంపూర్, యామపూర్ కథలాపూర్ మండలం రాజారాంతండా మెట్పల్లి మండలం చింతలపేట్ పంచాయతీల సర్పంచ్ లు ఏకగ్రీవమయ్యాయి. ఏకగ్రీవమైన సర్పంచులు వార్డు సభ్యులు సంబరాల్లో మునిగితేలుతున్నారు. కొందరికి రిజర్వేషన్ కలిసొంచి ఏకగ్రీవం కాక, మరికొందరు గ్రామంలో సొంత డబ్బులతో గుడి తోపాటు పలు అభివృద్ధి పనులు చేస్తామని ఏకగ్రీవమయ్యారు. గ్రామ అభివృద్ధి కాంక్షిస్తూ గ్రామస్తులంతా ఐక్యంగా సర్పంచ్ ని పలు వార్డులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందంటున్నారు.

# దావోస్ స్థాయిలో గ్లోబల్ సమ్మిట్

### వార్ రూమ్‌ను సందర్శించిన సిఎం రేవంత్

**హైదరాబాద్,ప్రభాత సూర్య:** తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌ను డిజిటల్ రూపంలో ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. గ్లోబల్ సమిట్‌ను దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు స్థాయిలో నిర్వహించాలని సీఎం చెప్పారు. ప్రజాభవన్‌లో గ్లోబల్ సమిట్ వార్ రూమ్‌ను సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించి.. ఏర్పాట్లపై సమీక్షించారు. తెలంగాణ దీర్ఘకాలిక భవిష్యత్ లక్ష్యాలు, ప్రపంచంతో పోటీ పడే సామర్థ్యాన్ని ప్రతిబింబించేలా విజన్ డాక్యుమెంట్‌కు తుది మెరుగులు దిద్దాలని అధికారులకు సీఎం చెప్పారు. విజన్ డాక్యుమెంట్‌ను డిజిటల్ రూపంలో ప్రజలకు అందుబాటులో ఉంచి.. పారదర్శకతకు, ప్రజల భాగస్వామ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. తెలంగాణ సామర్థ్యం, ఆకాంక్ష, వ్యూహాత్మక ప్రాధాన్యతలను ప్రతిపాదించేలా సదస్సు ఉండాలని సీఎం స్పష్టం చేశారు.

# సిసిఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తికి మద్దతు ధర

### పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు

పెద్దపల్లి: మండలంలోని నిమ్మనపల్లి మహాలక్ష్మి జిన్నింగ్ మిల్లులో గురువారం సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిన్నింగ్ మిల్ యాజమాన్యంతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ప్రారంభించారు. అనంతరం రైతు కలవేన మల్లేశంకు చెందిన 27. 80 క్వింటాళ్ల పత్తిని కోనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ నాణ్యమైన ఏ గ్రేడ్ పత్తికి క్వింటాలుకు రూ. 8100 మద్దతు ధర ప్రభుత్వం చెల్లిస్తున్నట్లు తెలిపారు. 8 నుండి 12 శాతం లోపు తేమ ఉండేలా పత్తిని సిసిఐ కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని రైతులను కోరారు. ఈ ఏడాది వాతావరణ పరిస్థితులు అనుకూలించక పంటల దిగుబడి తగ్గిందన్నారు. రైతు లు పంటల మార్పిడీపై దృష్టి సారించాలని సూచించారు. వరి పొలాలు కోసిన తరవాత కోయకాలుకు రైతులు నిప్పు పెట్టడం వల్ల భూసారం తగ్గుతుందని, పంటకు ఉపయోగపడే సారవంతమైన కీటకాలు నశించి పంటల దిగుబడి తగ్గుతుందని రైతులు పంట అవశేషాలను భూమిలో కలియదున్నాలని తెలిపారు.

# బైక్‌కు సైడ్ ఇవ్వలేదన్న అక్కసు

### బస్ డ్రైవర్‌పై దాడికి బైకర్ యత్నం

**వేములవాడ,ప్రభాత సూర్య** ఇటీవల రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఓ కారు డ్రైవర్ తనకు సైడ్ ఇవ్వలేదన్న కారణంతో తండ్రి వయసున్న ఆర్టీసీ డ్రైవర్ పై దారుణంగా దాడికి పాల్పడిన ఘటన చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఆ కారు డ్రైవర్ తీరుపై ప్రజలు మండిపడ్డారు. ఆర్టీసీ డ్రైవర్ ఫిర్యాదుతో ఆ కారు డ్రైవర్ పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. ఈ ఘటన మరవకముందే మళ్లీ ఇదే జిల్లాలో తన బైకుకు సైడ్ ఇవ్వలేదని ఆర్టీసీ డ్రైవర్ పై దాడికి యత్నించాడు ఓ వ్యక్తి. మద్యం మత్తులో వేములవాడ డిపోకు చెందిన బస్సు డ్రైవర్ కండక్టర్ పై దాడికి యత్నించాడు ఆ వ్యక్తి.వేములవాడ పట్టణంలోని బ్రిడ్జి వద్ద మూర్తి రెడ్డి అనే వ్యక్తి తన బైక్‌కు సైడ్ ఇవ్వలేదన్న చిన్న కారణంతో మద్యం మత్తులో వేములవాడ డిపోకు చెందిన బస్సు డ్రైవర్, కండక్టర్‌లపై దుర్భాషలాడుతూ దాడికి దిగేందుకు ప్రయత్నించాడు. ప్రయాణికుల ముందే బూతులు తిడుతూ నానా హంగామా సృష్టించాడు. ఘటన సమయంలో డ్రైవర్ తో పాటు స్థానికులు వీడియోలు రికార్డ్ చేయగా అవి ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఘటనపై వెంటనే స్పందించిన పోలీసులు విచారణ చేపట్టి, వీడియోలను ఆధారంగా తీసుకొని చర్యలకు సిద్ధమయ్యారు. డ్రైవర్లు, కండక్టర్ల భద్రతను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కూడా కోరుతున్నారు. గత 15 రోజుల క్రితం ఇదే జిల్లాలో ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన ఘటన మరవకముందే మరోక ఘటన చోటు చేసుకోవడంతో ఆర్టీసీ సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. ప్రమాదాలను అతిక్రమిస్తూ, ప్రజలను భద్రంగా గమ్యస్థానాలకు చేర్చే తమపై వరుస దాడులు జరగడం ఆందోళన కలిగిస్తుందని ఆర్టీసీ సిబ్బంది వాపోతున్నారు.

# కోకాపేటలో మరికొంత భూమి వేలం

### ఎకరాకు రూ.77 కోట్ల 75 లక్షలకుపలికిన ధర

**హైదరాబాద్,ప్రభాత సూర్య :** కోకాపేట భూములు భూములకు ఉన్న డిమాండ్ ప్రస్తుతం తెలంగాణలో ఎక్కడా లేదు. వేలంలో హెచ్ఎండిఎకు కోట్లు కురిపిస్తున్నాయి. ఇటీవల నిర్వహించిన వేలంలో ఎకరాకు రూ.151 కోట్లు పలికి రికార్డు సృష్టించిన భూములు.. నాలుగో విడతలో కూడా భారీగా అమ్ముడుపోయాయి. శుక్రవారం కోకాపేట గోల్డెన్ మైల్ లోని 1.98 ఎకరాలకు ఈ వేలం వేశారు అధికారులు. వేలంలో ఎకరాకు రూ.77 కోట్ల 75 లక్షలకు దక్కించుకుంది ప్రైవేట్ ఎడ్యుకేషన్ మేనేజ్మెంట్ సంస్థ. 1.98 ఎకరాలకు వేలంగా వేయగా.. రూ.154 కోట్లు పొందించినట్లు ప్రకటించింది. ఈసారి నాలుగు విడతల్లో విడతల్లో కోకాపేట లో 29 ఎకరాలకు 3,862 కోట్ల రూపాయలు పొందింది.

# ముగిసిన మూడోదశ నామినేషన్లు

**హైదరాబాద్,ప్రభాత సూర్య** పంచాయతీ ఎన్నికల్లో భాగంగా శుక్రావారంతో నామినేషన్ల పక్రియ పూర్తయింది. మూడో దశ నామినేషన్ల స్వీకరణలో భాగంగా ఆఖరిరోజు నామినేషన్లు స్వీకరించారు. చివరి రోజు కావడంతో నామినేషన్ల పక్రియ ఊపందుకుంది. సాయంత్రం 5 గంటల వరకే నామినేషన్లు స్వీకరించాల్సి ఉన్నా.. ఎక్కువ మంది నామినేషన్లు వేయడంతో కేంద్రాలన్ని కిటకిటలాడాయి. గడువు లోను నామినేషన్ కేంద్రాలలోకి వచ్చిన అభ్యర్థులకు టోకెన్లు ఇచ్చి ఆలస్యంగానైనా నామినేషన్లను స్వీకరించారు దీంతో మూడో దశ ఆఖరిరోజు నామినేషన్ల స్వీకరణ పక్రియ ముగిసింది. మూడో విడతలో మొత్తం182 మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయి. అందులో భాగంగా 4 వేల159 సర్పంచ్ స్థానాలకు నామినేషన్లు వేశారు. శనివారం మూడో దశ నామినేషన్ల పరిశీలన ఉంటుంది. డిసెంబర్ 9న ఉపసంహారణ ఉంటుంది.

# తనకి బతకాలని లేదనే బాధని రష్మికతో పంచుకున్న అభిమాని.. ఏం సలహా ఇచ్చిందంటే..!



ఛలో అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులని పలకరించి ఆ తర్వాత మంచి విజయాలు అందుకొని బాలీవుడ్‌లోను సత్తా చాటుతుంది. ఇప్పుడు పాన్ ఇండియా స్టార్‌గా మారిన ఈ ముద్దుగుమ్మ గత కొద్ది రోజులుగా విజయ్ దేవరకొండతో ఎఫైర్ విషయంలో ఎక్కువగా వార్తలలో నిలుస్తూ ఉంటుంది. అయితే రష్మిక ఈ స్థాయికి రావడానికి చాలా కష్టాలు పడింది. ఆమె జీవితం పూలపాన్పు ఏమీ కాదు. చిన్నప్పుడుఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న ఈ అమ్మడు ఎన్నో అవరోధాలని ఎదుర్కొంటూ ఈ స్థాయికి చేరింది. బాల్యంలో తన తల్లిదండ్రులు అద్దె కట్టలేక ఎన్నోసార్లు ఇళ్లు మారాల్సి వచ్చిందని, పేరెంట్స్ పడుతున్న కష్టాలు చూసి కనీసం ఓ బొమ్మ కొనివ్వమని కూడా అడిగేదాన్ని కాదంటూ అప్పట్లో ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. అయితే చిన్నప్పుడు పడ్డ ఆ ఆర్థిక కష్టాలే తనకు డబ్బు విలువ తెలియజేసేలా చేసిందని పేర్కొంది. కెరీర్ విషయంలో స్థిరంగా ఉండాలని, మనసుకు నచ్చిన పని చేయాలని తాను అందరికీ సలహా ఇస్తానంటూ రష్మిక పేర్కొంది. కూర్గ్ లాంటి ఒక చిన్న పట్టణంలో పుట్టిన తాను, ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానంటే అందుకు కారణం వచ్చిన ప్రతి అవకాశాన్నీ సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగడమే అని తెలియజేసింది. ఈ ప్రయాణంలో ఎదురయ్యేవి కఠినమైన పాఠాలు కావు, అన్నీ విలువైన అనుభవాలే. ఎల్లప్పుడూ ఉత్తమంగా ఉండేందుకు ప్రయత్నించండి. కానీ, ఇతరులను సంతోషపెట్టాలనే భారాన్ని మాత్రం మోయకండి. మీ ఆనందంపై దృష్టి సారించండి అని స్ఫూర్తిదాయకమైన సలహాలు ఇచ్చింది. ఇక ఒక అభిమాని, "జీవితంలో ప్రతిదీ తప్పుగా జరిగే సమయంలో, కనీసం బతకాలని కూడా అనిపించకపోతే, ఎలా ఎదుర్కోవాలి? నేను విలువలేని మనిషినిగా అనిపిస్తోంది. దయచేసి సూచనలివ్వండి" అంటూ రష్మికను అడిగారు.దానికి స్పందించిన రష్మిక.. , "నీకు నమ్మకంగా ఉన్న వాళ్ళ మధ్య ఉంటే ఈ రోజు కూడా గడిచిపోతుంది అని నమ్మాలి. అదే పనిని రేపూ, ఎల్లుండీ కొనసాగిస్తూ ఉంటే ఆ తరువాత నీకే అర్థం అవుతుంది.. నీవు ఎదుగుతున్నావు అని, కష్టాలని సమర్థవంతంగా ఎదుర్కొంటున్నావు అని. ఆ తర్వాత నీ శక్తిని చూసి నీకే గర్వంగా అనిపిస్తుంది అంటూ రష్మిక చాలా తెలివిగా అభిమానికి సమాధానం ఇచ్చింది. ఆమెపై ప్రశంసల జల్లు కురుస్తుంది. కాగా, రష్మిక మందన్న గత రెండేళ్లలో నటించిన మూడు బ్లాక్‌బస్టర్ సినిమాలు యానిమాల్, పుష్ప 2, ఛావా ప్రపంచవ్యాప్తంగా ఏకంగా 3వేల 300 కోట్లకుపైగా వసూళ్లు సాధించిన విషయం తెలిసిందే.

# అదే నా చివరి చిత్రం కావొచ్చు అంటూ అమీర్ కామెంట్స్.. షాక్‌లో ఫ్యాన్స్



బాలీవుడ్ మిస్టర్ పర్‌ఫెక్ట్ ఆమీర్ ఖాన్ చేయని ప్రయోగం లేదంటే అతిశయోక్తి కాదేమో. కెరీర్‌లో వైవిధ్యమైన చిత్రాలు చేసిన ఆయన ఎన్నో వెరైటీ పాత్రలు పోషించి అలరించారు. ఇప్పటికీ అదే శైలిలో నడుస్తున్నారు. అందుకే అభిమానులు ఆయనని ముద్దుగా బాలీవుడ్ మిస్టర్ పర్‌ఫెక్ట్ అంటుంటారు. ఆమీర్ ఖాన్ త్వరలో 'సీతారే జమీన్ పర్' అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఈ చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌లో యాక్టివ్‌గా పాల్గొంటున్నాడు. ఈ క్రమంలో రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమిర్, తాను చాలా ఏళ్లుగా కలలు కంటున్న 'మహాభారతం' ప్రాజెక్ట్ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. మహాభారతం చిత్రం అనేది తన చిన్నప్పటి కల అని అన్నారు. ప్రపంచంలో ఉన్న ప్రతీ భావోద్వేగం, ప్రతి మానవ సంబంధం మహాభారతంలో కనిపిస్తుంది. నేను దాన్ని సినిమా రూపంలో మలచాలని కోరుకుంటున్నాను అని చెప్పారు. ఈ సినిమా నా కెరీర్‌లో చివరి సినిమా కూడా కావొచ్చు అని ఆయన తెలియజేశారు. ఇలాంటి గొప్ప కథ తర్వాత నాకు ఇంకా ఏం చేయాలో కూడా అర్థం కాని పరిస్థితి. నాకు పని చేస్తూ చనిపోవాలని ఉంది కాని, బహుశా ఇదే చివరి సినిమా అవుతుందని ఆమీర్ అన్నారు. ఈ కామెంట్స్‌తో ఫ్యాన్స్ షాక్‌లో ఉండిపోయారు. మీరు ఎన్నో గొప్ప సినిమాలు చేయాలి, ఇప్పుడే రిటైర్మెంట్ ఆలోచన చేయకండి అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఆమిర్ ప్రస్తుతం మూడు ప్రాజెక్ట్స్ తో బిజీగా ఉన్నారు. 'హ్యాపీ పటేల్', 'చార్ దిన్ కీ చాందనీ', 'మహాభారతం'తో పాటు జోయా అక్తర్ సినిమాలో కూడా నటిస్తున్నారు. అయితే మహాభారతం మాత్రం ఆమిర్ డ్రీమ్ ప్రాజెక్ట్ అంటున్నారు. అయితే రాజమౌళి కూడా మహాభారతం తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని చెప్పినా ఆయన ఆ వైపు అడుగులు వేయలేదు. అయితే జక్కన్న కన్నా ముందు ఆమీర్ ఖాన్ రంగంలో దిగడం చర్చనీయాంశంగా మారింది. ఈ ఏడాది ప్రీ ప్రొడక్షన్ పనులు మొదలు పెట్టనున్నట్లు చెప్పారు. అయితే స్క్రిప్ట్ రాయడానికి టైం పడుతుందని.. పైగా అన్ని క్యారెక్టర్లను ఒకే సినిమాలో చూపించలేం కాబట సీరిస్ గా దీన్ని తెరపైకి తీసుకొస్తానంటూ పేర్కొన్నారు.

# బరువు తగ్గేందుకు తక్కువ తిన్నాను.. టీబీ వచ్చింది: బాలీవుడ్ నటి



సినిమా తారలకు ఫిట్‌నెస్ చాలా అవసరం. ముఖ్యంగా హీరోయిన్లు ఈ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాల్సివస్తోంది. కొంచెం బొద్దుగా కనిపించినా సరే.. వాళ్లను దూరం పెట్టేస్తుంటారు. అందుకే హీరోయిన్లు తమ శరీరాన్ని జాగ్రత్తగా కాపాడుకుంటారు. బరువుని కంట్రోల్ చేసేందుకు డైటింగ్‌తో పాటు డేటింగ్ కూడా చేస్తుంటారు. అయినప్పటికీ వారి శరీరంపై ట్రోలింగ్ జరుగుతూనే ఉంటుంది. తాజాగా బాలీవుడ్ నటి కుషా కపిల శరీరంపై కూడా నెట్టింట ట్రోలింగ్ జరిగింది. ఉన్నపళంగా బరువు తగ్గడంపై రకరకాల పుకార్లు వచ్చాయి. దీంతో ఈ విషయంపై స్వయంగా కుషానే వివరణ ఇచ్చింది. తన బాడీ గురించి ఇతరులతో మాట్లాడాల్సిన అవసరం లేదని..తనకు నచ్చినట్లుగా తాను ఉంటానని చెబుతూనే ఎందుకు బరువు తగ్గాల్సి వచ్చింది వివరించింది. బరువు తగ్గడం నాకేమి కొత్తకాదు. స్కూల్ డేస్‌లో ఉన్నప్పుడే నేను బరువు పెరిగాను. దీంతో మా అమ్మ నన్ను జిమ్‌లో జాయిన్ చేయించడంతో మళ్లీ మాములు స్థితికి వచ్చాను. ఆ తర్వాత కాలేజీ రోజుల్లో మళ్లీ నా బరువు విపరీతంగా పెరిగింది. ఎందుకు అలా జరిగిందో తెలియదు. నా బాడీని పట్టించుకోకుండా నా కామెడీపైనే ఎక్కువ ఫోకస్ చేశాను. లెక్చర్లు కూడా నా చదువుని పట్టించుకోకుండా నా కామెడీని ఎంజాయ్ చేసేవాళ్లు. 22 ఏళ్ల వయసులో నేను చాలా బరువు పెరిగాను.

# ఫొటో వెనక మతలబు



తెలుగు ఇండస్ట్రీలో అనతికాలంలోనే అగ్ర నాయికల్లో ఒకరిగా గుర్తుంపును తెచ్చుకుంది అచ్చ తెలుగందం శ్రీలీల. జయాపజయాలతో సంబంధం లేకుండా భారీ చిత్రాల్లో అవకాశాలను సొంతం చేసుకుంటూ కెరీర్‌లో దూసుకుపోతున్నది. తాజాగా ఈ భామ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో షేర్ చేసిన ఓ ఫొటో అందరిలో ఆసక్తిని పెంచింది. ఆమె కుటుంబ సభ్యులు పసుపు, కుంకుమ రాసి ఆశీర్వదిస్తున్న ఫొటోలను పంచుకున్న శ్రీలీల..వాటికి 'బిగ్‌డే' 'కమింగ్ సూన్' అనే క్యాప్షన్‌లను జత చేసింది. ఈ ఫొటోలను చూసిన నెటిజన్లు .. శ్రీలీల నిశ్చితార్థ వేడుకను జరుపుకుందని కామెంట్లు చేస్తున్నారు. మరికొందరేమో ఏదైనా వాణిజ్య ప్రకటన కోసం శ్రీలీల ఈ ఫొటోలను షేర్ చేసిందని, ఎంగేజ్‌మెంట్ వంటి ప్రత్యేక సందర్భాన్ని ఆమె ఎందుకు గోప్యంగా ఉంచుతుందని అభిప్రాయపడుతున్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం నిశ్చితార్థ వార్తల్లో ఏమాత్రం నిజం లేదని తెలిసింది. శ్రీలీల కుటుంబ సభ్యులు ఇంట్లో జరిగే ప్రతీ వేడుకను సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తారని, ఈ ఫొటో కూడా అలాంటి వేడుక సందర్భంగా తీసిందేనని అంటున్నారు. ఏదిఏమైనా ఒక్క ఫొటో అభిమానుల్లో అనేక చర్చలకు దారితీసింది.

# చెట్టు వెనక్కి వెళ్లి దుస్తులు మార్చుకోమన్నారు..: నటి



సీనియర్ నటి శోభన ఇటీవల ఇన్‌స్టా వేదికగా అభిమానులతో ముచ్చటించారు. తన కెరీర్‌కు సంబంధించిన ఎన్నో విషయాలను నెటిజన్లతో పంచుకున్నారు. ముఖ్యంగా బాలీవుడ్ అగ్ర నటుడు అమితాబ్ బచ్చన్‌తో 'కల్కి 2898 ఏడీ' లో వర్క్ చేయడంపై ఆమె స్పందించారు. ఈ సినిమా కంటే ముందు ఎన్నో ఏళ్ల క్రితం ఆయనతో కలిసి వర్క్ చేశానని ఆనాటి రోజులు గుర్తు చేసుకున్నారు. అంతేకాకుండా, ఆ సమయంలో తనకు ఎదురైన ఒక చేదు అనుభవాన్ని ఆమె బయటపెట్టారు. "అమితాబ్ బచ్చన్ ఎంతో మంచి వ్యక్తి. ఆనాటి నుంచి ఇప్పటివరకూ ఆయన ఏమీ మారలేదు. మానవత్వం ఉన్న వ్యక్తి. ఆయన గురించి మీ అందరికీ ఒక ఆసక్తికర విషయాన్ని చెప్పాలనుకుంటున్నాను. 'కల్కి' కంటే ముందు ఎన్నో ఏళ్ల క్రితం ఆయనతో నేనొక ప్రాజెక్ట్ కోసం వర్క్ చేశాను. ఆయన హీరోగా నటించిన సినిమాలో ఒక పాటకు డ్యాన్స్ చేశా. సాంగ్ షూటింగ్ అహ్మదాబాద్‌లో జరిగింది. ఆ ఒక్క సాంగ్‌లోనే నేను చాలా కాస్ట్యూమ్స్ మార్చుకోవాల్సి ఉంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.